/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
శనివారం
25-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 297
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, శనివారం, తిథి. త్రయోదశి సా.05.22 వరకు, నక్షత్రం: అశ్విని, మ:02.55 వరకు, వర్జ్యం: ఉ.12.11-01.44 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.59-08.43 వరకు, రాహుకాలం: ఉ.09.16-10.39 వరకు



## రేపే రాజస్థాన్‌లో పోలింగ్

మొత్తం 200 అసెంబ్లీ స్థానాల్లో 199 స్థానాలకు పోలింగ్

రాజస్థాన్ వ్యాప్తంగా 51,507 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

పోటీ ప్రధానంగా కాంగ్రెస్-బీజేపీ మధ్య నెలకొంది

వివరాలు.. 2లో



## బీజేపీ జెండా ఎగురవేస్తాం..

తెలంగాణలో కుటుంబ పాలనకు చరమగీతం

మంత్రి మల్లారెడ్డి కబ్జాలకు అంతే లేదు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే

మేడ్చల్ ప్రచారంలో మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**మేడ్చల్, నవంబర్ 24 (మనం న్యూస్):** కీసర మండలం రాంపల్లిలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో భాగంగా బీజేపీ పార్టీ ..మిగతా 2లో



## కారు స్టీరింగ్.. ఎంఐఎం చేతిలో..

పదేళ్లలో తెలంగాణను కేసీఆర్ నాశనం చేశాడు

బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సీఎం

కేసీఆర్ అక్రమాలపై విచారణ చేయించి జైలుకు పంపుతాం

ఆర్మూర్ బస్ డిపో స్థలాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి కబ్జా చేశాడు

పసుపు బోర్డు ఏర్పాటు చేస్తాం

విజయ సంకల్పంతో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

**ఆర్మూర్, నవంబర్ 24 (మనం న్యూస్):** రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ కారు స్టీరింగ్ సీఎం కేసిఆర్ చేతిలో లేదని, ఈ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందన్నారు. బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి రాగానే 4 శాతం ముస్లీం రిజర్వేషన్లను తొలగిస్తామని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్‌లో గల బైపాస్ రోడ్డు పక్కన శుక్రవారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే తెలంగాణ అభివృద్ధికి కంకణ బద్ధులై ఉంటామన్నారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజల కోసం కేసిఆర్ ఒక్క పని చేయలేదని అయితే కుమారుడు కేటిఆర్ కోసం లక్షల కోట్లు సంపాదించి పెట్టారన్నారు. ఆర్మూర్ టిఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి బస్ డిపో స్థలాన్ని కబ్జాచేసి పెద్ద షాపింగ్ మాల్‌ను నిర్మించాడని తెలిపారు. స్థలాన్ని కబ్జా చేసి షాపింగ్ మాల్ నిర్మించిన జీవన్ రెడ్డికి కేసిఆర్ ఏ విధంగా పార్టీ టికెట్ ఇచ్చారని ప్రశ్నించారు. పెద్ద మొత్తంలో డబ్బులు ముట్టడం వల్లనే పార్టీ ..మిగతా 2లో

## తెలంగాణ సంపద దోపిడీ



రాష్ట్రంలో 40లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఒక్కరికైనా నిరుద్యోగ భృతి వచ్చిందా..?

కేసీఆర్ కుటుంబానికి మాత్రం ఉద్యోగాలు, మంత్రి పదవులు వచ్చాయా?

పెండింగ్‌లోనే ప్రాజెక్టులు

ఈ సర్కార్ పోతేనే యువతకు నౌకర్లు

దేశ సంపద అదానీకే

ఆరు గ్యారంటీలు పక్కా అమలు

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటే

తెలంగాణలో మహిళలకు రక్షణ లేదు

హుస్నాబాద్‌కు మెడికల్ కళాశాల

ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ

తెలంగాణలో కేసీఆర్ కుటుంబంలోనే ఉద్యోగాలు వచ్చాయని, యువతకు ఉద్యోగాలు రావాలంటే కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు పోవాలి.. స్వరాష్ట్రంలో యువతకు న్యాయం జరిగిందా.. ఉద్యోగాలు వచ్చాయా? విద్య, వైద్య రంగాల్లో మౌళిక వసతుల కల్పనలో మార్పు వచ్చిందా.. పేదల గోడును పట్టించుకోకుండా ధనవంతుల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుంది.

– ప్రియాంక గాంధీ

వివరాలు.. 2లో



## మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలి

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ

వివరాలు.. 6లో



## బిఆర్ఎస్‌కు నవంబర్ 30 ఎక్స్‌పైర్ డేట్

రాహుల్ భారత్ జోడో యాత్రతో పెరిగిన పార్టీ ప్రతిష్ట

కేసీఆర్ బైబై చెప్పనున్న రాష్ట్ర ప్రజలు

ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు

అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయరాం రమేష్

7



## గోల్‌మాల్ చేసేవారు ఎవరు?

ఆగం కాకండి.. ఆలోచించి ఓటేయండి..

బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం.. ప్రజలందరి సంక్షేమం కోసం

తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ

వారు చేసిన చిన్న తప్పుకు 58 ఏళ్లు అరిగోస పడ్డాం

మంచిర్యాల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

వివరాలు.. 2లో

## పైసా దేనా.. ఓట్ లేనా.. ఇది కేసీఆర్ నైజం

వచ్చే ఎన్నికల్లో భైంసాలో ఎగిరేది కాషాయ జెండానే

ముదోల్ అంటేనే చదువుల తల్లి సరస్వతి దేవికి నిలయం

ము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తామని ఈటల హామీ

కేసీఆర్ గజకర్ణ గోకర్ణ టక్కు టమారా విద్యలు బందుజేయి..

నీ చీటి చెల్లిపోయింది : సీఎం కేసీఆర్‌పై ఈటల ఫైర్



**నిర్మల్, నవంబర్ 24 (మనం న్యూస్):** రెండోసారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కళ్లు నెత్తికి ఎక్కాయన్నారు బీజేపీ నేత, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్. శుక్రవారం ఆయన నిర్మల్ జిల్లా ముదోల్లో పర్యటించిన ఆయన అక్కడ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో ..మిగతా 2లో



కాంగ్రెస్ ఘనవిజయం

## ఖాయం

మళ్లీ విజయోత్సవ సభకు వస్తా..

ఇసుకలో మేడిగడ్డ బ్యారేజీ కట్టిన అవినీతి చరిత్ర కేసీఆర్‌ది

జిల్లాలో 12కు 12 స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను డిసెంబర్ 9న బొందపెట్టి.. ఇందిరమ్మ రాజ్యం తెచ్చే బాధ్యత మీదే

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

వివరాలు.. 2లో

## అభివృద్ధిని విస్మరించిన గంగుల..



నన్ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడు

ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన ఐటీ టవర్‌లో తొండలు గుడ్లు పెడుతున్నాయి

యాదవులతో డబ్బులు కట్టించుకుని గొర్రెలివ్వకుండా మోసం చేశారు

నాకొక్క అవకాశమివ్వండి.. అవినీతి, అక్రమాల లెక్క తేలుస్తా

కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్

వివరాలు.. 2లో

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు



దేశం కాంగ్రెస్ వైపు చూస్తుంది..

కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం..

ప్రచార సభలో కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్

వివరాలు.. 6లో

## మోడీది నేర ఆలోచన



కేసీఆర్ పాలనలో పెరిగిన నిరుద్యోగం

టీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటే

పువ్వాడ తోటలో గంజాయి మొక్క అజయ్

సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

వివరాలు.. 7లో





## అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి



కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది.. ప్రజలకు అండగా ఉంటుంది

ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్ (నేరేడుచర్ల), నవంబర్ 24 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం నేరేడుచర్ల మండల పరిధిలోని చిల్లేపల్లి, ..మిగతా 2లో

## కాంగ్రెస్ ఘనవిజయం ఖాయం..

నల్గొండ, నవంబర్ 24 (మనం న్యూస్): పార్టీ ఫిరాయించిన ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనియొద్దని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం నల్గొండ జిల్లా నకిరేకల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే.. కేసీఆర్ పాలనలోనే తెలంగాణకు ఎక్కువ నష్టం జరిగిందన్నారు. ఇసుకలో మేడిగడ్డ బ్యారేజి కట్టిన అవినీతి చరిత్ర కేసీఆర్‌ది.. కాంగ్రెస్‌కు పేరు వస్తుందని ఎస్ఎల్బీసీ నిర్లక్ష్యం చేశాడని ఆరోపించారు. హైదరాబాద్‌లో కేసీఆర్ 10 వేల ఎకరాలను ఆక్రమించాడన్నారు. ఉమ్మడి జిల్లాలో 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలవాలని, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోటన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నేను అనుకుంటే కాంగ్రెస్ పార్టీ ఘన విజయం ఖాయమని, మళ్ళీ విజయోత్సవ సభకు వస్తానంటూ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవిని వదులుకుండని, కేసీఆర్ ఎన్నడూ పదవులను పూచికపుల్లలా వదిలేయలేదన్నారు. ఎలక్షన్లు, సెలక్షన్లు, కలెక్షన్లు విధానంతో కేసీఆర్ ముందుకెళ్లిండని, కానీ వెంకట్ రెడ్డిగారు తెలంగాణ వచ్చే వరకు మంత్రి పదవి తీసుకోలేదని గుర్తు చేశారు. చిరుమర్తి లింగయ్యను రెండుసార్లు గెలిపిస్తే పార్టీని నమ్ముకున్న కార్యకర్తల గుండెలపై తన్నిండని, పార్టీ ఫిరాయించి దొరగారి గడీలో మీ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిండంటూ ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయించిన 12 మంది కాంగ్రెస్ నేతల్లో ఏ ఒక్కరినీ అసెంబ్లీ గేటును తాకనీయొద్దని ప్రజలకు పిలుపినిచ్చారు. అక్కడి సూర్యుడు ఇక్కడమొలిచినా.. ప్రాణం పోయినా.. ఏ ఒక్కరినీ అసెంబ్లీ గేటును తాకనివ్వొద్దు.. ఇప్పుడు మీరు ఇవ్వబోయే తీర్పు వందేళ్ల వరకు చరిత్రలో నిలిచిపోవాలన్నారు. ఆనాడు వెంకన్న వైఎస్‌తో కొట్లాడి ఎస్ఎల్బీసీ టన్నెల్ ద్వారా 3 లక్షల 60 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రాజెక్టు మంజూరు చేయించారు.. ఉమ్మడి రాష్ట్రంలో 30 కిలోమీటర్లు టన్నెల్ తవ్వారు. ఇంకో పది కిలోమీటర్లు పూర్తి చేస్తే ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చేవి తెలిపారు. కానీ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, కాంగ్రెస్‌కు పేరు వస్తుందనే ఎస్ఎల్బీసీని కేసీఆర్ పడావు పెట్టారన్నారు. నకిరేకల్ వేదికగా కేసీఆర్ను సూటిగా అడుగుతున్నా ఎస్ఎల్బీసీని ఎందుకు పూర్తి చేయలేదు? ప్రశ్నించారు.

కేసీఆర్ బక్కోడు కాదు.. మేల్కొంటే బకాసురుడు.. పడుకుంటే కుంభకర్ణుడు అంటూ విమర్శించారు. 60 ఏళ్లల్లో 16 మంది సీఎంలు చేసిన అప్పు 69 వేల కోట్లు.. కానీ పదేళ్లలో కేసీఆర్ కుటుంబం చేసిన అప్పు 6 లక్షల కోట్లుని తెలిపారు. ఎవడు దొంగ.. ఎవడు గజదొంగ తెలంగాణ ప్రజలు ఆలోచించాలని, కేటీఆర్.. మీ అయ్య వంద నోటులాంటి వాడు కాదు.. దొంగనోటు లాంటివాడని విమర్శించారు. నల్లగొండ గడ్డ కాంగ్రెస్ అడ్డా ఉమ్మడి జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. జిల్లాలో 12కు 12 స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని, కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను డిసెంబర్ 9న బొందపెట్టి ఇందిరమ్మ రాజ్యం తెచ్చే బాధ్యత మీదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## పైసా దేనా.. ఓట్ లేనా..
## ఇది కేసీఆర్ నైజం

(మొదటిపేజీ తరువాయి)

భైంసాలో ఎగిరేది కాషాయ జెండానే అన్నారు. ముదోల్ అంటేనే చదువుల తల్లి సరస్వతి దేవికి నిలయమని, మేము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తామని హామి ఇచ్చారు. కేసీఆర్ గజకర్ణ గోకర్ణ టక్కు టమారా విద్యలు బందుజేయి.. నీ చీటి చెల్లిపోయిందంటూ ఫైర్ అయ్యారు. కేసీఅర్ గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు పెట్టడంలో నంబర్ వన్ అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇచ్చే పైసలు తీసుకోని.. ఓటు బీజేపీ వేయండిని ఈటెల పిలుపునిచ్చారు. పైసా దేనా.. ఓట్ లేనా.. ఇది కేసీఆర్ నైజమని, అక్కడ ఆయనో చక్రవర్తి.. ఇక్కడి ఎమ్మెల్యే ఓ నిజాం చక్రవర్తి అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పేదొల్ల ముఖ్య మంత్రిని అన్న కేసీఆర్.. డబల్ బెడ్ రూం ఇండ్లు యాడపోయినయ్ అని ప్రశ్నించారు. నమ్మకానికి మారు పేరు నరేంద్ర మోదీ అని, అబద్ధాలకు కేర్ ఆఫ్ అడ్రస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే క్వింటాల్‌కు 3100 రూపాయల మద్దతు ధర ఇస్తమని, డిసెంబర్ 4 నుంచి అమలు చేస్తామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎరువుల సబ్సిడీ తొమ్మిది వేల రూపాయలు ఇస్తామని, ఏ జబ్బులకైనా పది లక్షల ఉచిత వైద్యాన్ని కల్పిస్తామన్నారు. అలాగే డ్రిప్.. డ్రిల్.. సబ్సిడీ ట్రాక్టర్లు ఇస్తామని ఈటెల తెలిపారు.

## బీజేపీ జెండా ఎగురవేస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

తలపెట్టిన సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. ఆయనతో పాటు మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. మేడ్చల్ నియోజకవర్గంలో సైలెంట్ ఓటింగ్ జరుగుతుందని, తాను చేసిన సేవలు తనను అత్యధిక మెజారిటీతో గెలిపిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనన్నారు. మంత్రి మల్లారెడ్డి కబ్జాలకు అంతేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ ఈసారి తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేసి బీజేపీ ప్రభుత్వాన్ని నెలకొల్పుతామని తెలిపారు. 10 సంవత్సరాల నుంచి తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. 27 సంవత్సరాలుగా గుజరాత్ ను దేశంలోనే ఒక మాడల్‌గా అభివృద్ధి చేశామని, ఇక్కడ ఎందుకు అభివృద్ధి చెందలేదని కేసీఆర్‌ను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. అటల్ బిహారీ వాజపేయి నుంచి మోడీ వరకు బీజేపీ ప్రభుత్వాలు నాయకులపై ఏ ఒక్క అవినీతి మచ్చ లేదని అన్నారు. కుటుంబానికి ఒక్క ఉద్యోగం ఇస్తానని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. మోసం చేసి పేపర్ లీకేజీలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తామని ఏ ఒక్క దళితునికి ఇవ్వలేదన్నారు. 10 లక్షల దళితబంధు ఎవరికీ ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి ఉందని బీజేపీ అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు.

# తెలంగాణ సంపద దోపిడీ



హుస్నాబాద్, నవంబర్ 24 (మనం న్యూస్): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు నాడు మిగులు బడ్జెట్‌తో ఉంటే తొమ్మిదిన్నరేండ్ల పాలనలో సంపదనంతా కేసీఆర్ కుటుంబం దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విమర్శించారు. పట్టణ కేంద్రంలోని అమరుల స్థూపం వద్ద విజయభేరి సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరై ప్రసంగించారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబంలోనే ఉద్యోగాలు వచ్చాయని, యువతకు ఉద్యోగాలు రావాలంటే కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు పోవాలని ఆమె అన్నారు. స్వరాష్ట్రంలో యువతకు న్యాయం జరిగిందా.. ఉద్యోగాలు వచ్చాయా? విద్య, వైద్య రంగాల్లో మౌళిక వసతుల కల్పనలో మార్పు వచ్చిందా.. పేదల గోడును పట్టించుకోకుండా ధనవంతుల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుంన్నారు. రాష్ట్రంలో 40లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఒక్కరికై నా నిరుద్యోగ భృతి వచ్చిందా..? కేసీఆర్ కుటుంబానికి మాత్రం ఉద్యోగాలు, మంత్రి పదవులు వచ్చాయన్నారు. మన పిల్లలు కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంటే..పేపర్లు లీకవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న ప్రాజెక్టు నిర్మాణాల్లో అవినీతి జరిగిందన్నారు. అవినీతి సొమ్మును ప్రజల సంక్షేమం కోసం ఉపయోగిస్తే బాగుండేదన్నారు. మోదీ, కేసీఆర్ కలిసే ఉన్నారని ఆమె తెలిపారు. తెలంగాణ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యన జరుగుతున్నాయని తెలిపారు. ఢిల్లీలో బీజేపీకి బీఆర్ఎస్ మద్ధతు ఇస్తే, తెలంగాణలో బీఆర్ఎస్‌కు బీజేపీ మద్ధతు ఇస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు. వివిధ రాష్ట్రాల్లోని అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తున్న మజ్లిస్ (ఎంఐఎం).. తెలంగాణకు వచ్చే సరికి కేవలం 9 స్థానాల్లోనే అభ్యర్థుల్ని నిలబెట్టిందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటేనని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదనంతా అదానీకే ఇస్తుందని ఆమె ఆరోపించారు. మా తండ్రి రాజీవ్‌గాంధీ చనిపోయినపుడు మాకు అండగా నిలిచింది పి.వి.నరసింహారావు అని వారి కుటుంబాన్ని ఎప్పుడు గుర్తు పెట్టుకుంటాం అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేసారన్నారు. గౌరవెల్లి, గండిపల్లి, తోటపల్లి రిజర్వాయర్‌లను ఎందుకు పూర్తి చేయలేదంటూ ఆమె ప్రశ్నించారు. భూసేకరణకు సంబంధించి పరిహారం అందిందా అంటూ ప్రజలను అడిగి ఆమె తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిన్న ముల్కనూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేసాడో చెప్పాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో భూనిర్వాసితుల నుండి భూమి లాక్కుంటుంటే శాసనసభ్యుడు మీకు అండగా ఎందుకు నిలవలేదన్నారు. పది సంవత్సరాలు మౌనంగా ఉండి ఇప్పుడు మళ్లీ ఓటు అడిగేందుకు ఏ మోహం పెట్టుకుని వస్తున్నాడంటూ ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో చత్తీస్‌ఘడ్, కర్ణాటక, రాజస్థాన్‌లో రైతులకు రుణమాఫీ చేసామన్నారు. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్, బీజేపీ మరుగున పెడుతుందన్నారు. తెలంగాణలో మహిళలకు రక్షణ లేదని ఆత్యాచారాలు ఎక్కువ అవుతున్నాయని ఆమె మండిపడ్డారు. ఓవైసి ఎప్పుడూ రాహుల్ గాంధీని విమర్శిస్తారన్నారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ప్రజలను ఆయన మమేకం చేసారన్నారు. కాంగ్రెస్ గెలుపును అడ్డుకోవడానికి ఈ మూడు పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవినీతిని మొత్తం కక్కిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇంచార్జీ మాణిక్ రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి పి.సి.విష్ణునాథ్, అసెంబ్లీ ఇంచార్జ్ గోపినాథ్ ఫలని అప్పన్, హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మయ్య, నాయకులు అక్కు శ్రీనివాస్, చిత్తారి రవీందర్, తదితరులున్నారు.

### 6 గ్యారంటీలను అమలు చేస్తాం..

కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలుచేస్తాం. మహిళల కోసం మహాలక్ష్మి యోజన కింద నెలకు రూ.2500చొప్పున వారి ఖాతాలో వేస్తాం. ఇల్లు లేని నిరుపేదలకు నిర్మాణానికి రూ.5 లక్షలిస్తాం. రూ.500కు గ్యాస్ సిలిండర్, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 24 గంటల ఉచిత కరెంటును అమలు చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే పంటలకు మద్ధతు ధర, కింటాల్ వరిధాన్యానికి రూ.500 బోనస్ అందజేస్తామన్నారు. చత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రుణమాఫీ చేసాయి. కర్ణాటకలోనూ మేమిచ్చిన హామీలు అమలు చేస్తున్నాం.

### హుస్నాబాద్‌కు మెడికల్ కళాశాల..

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హుస్నాబాద్ ప్రాంతానికి మెడికల్ కళాశాల మంజూరీ చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. మెడికల్ కళాశాల రావడంతో ఇక్కడ యువతకు ఉద్యోగవకాశాలు మెరుగుపడుతాయన్నారు. మెడికల్ కళాశాల రావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

### స్టెప్పులేసిన పొన్నం..

వర్షం కారణంగా సభకు ప్రియాంక గాంధీ వస్తదో రాదో అన్న బాధతో హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ కన్నీటి పర్యంతమయ్యారు. కొద్ది సేపటికే హెలికాప్టర్‌లో ప్రియాంక గాంధీ వస్తుందని సమాచారం తెలియడంతో కాంగ్రెస్ నాయకులతో ఆయన స్టెప్పులేసి కార్యకర్తల్లో జోష్ నింపారు.

# గోల్‌మాల్ చేసేవారు ఎవరు?



మంచిర్యాల, నవంబర్ 24 (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆగం కాకుండా, ఆలోచించి ఓటు వేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కొత్త కొత్త వేషాలతో వస్తోన్న వారి మాటలను నమ్మకుండా, అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా ముందుకు సాగుతోన్న బిఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. మంచిర్యాల పట్టణంలో శుక్రవారం నిర్వహించిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు వేసే ఓటు ఐదేళ్ల భవిష్యత్‌కు బాటలు వేస్తుందన్నారు. మంచి ఎమ్మెల్యే గెలిస్తే మంచి ప్రభుత్వం వస్తదని, చెడ్డ ఎమ్మెల్యే ప్రభుత్వం వస్తదన్నారు. మీరు తప్పకుండా నిలబడ్డ అభ్యర్థుల గురించి ఆలోచించాలని, మీకు నిజాయితీగా ఎవరుంటారు, గోల్ మాల్ చేసేవారు ఎవరు అని చూసి ఓట్లు వేయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసమని, ప్రజలందరి సంక్షేమం కోసమన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో రెండు దఫాలుగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. ఉన్న తెలంగాణాను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, వారు చేసిన చిన్న తప్పుకు 58 ఏళ్ళు అరిఘోస పడ్డామన్నారు. మంచినీరు, కరెంటు ఘోస, సింగరేణిని ముంచింద్రని ఇలా అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ మనలను ఏడిపించిందని కెసిఆర్ వ్యాఖ్యానించారు. దివాకర్ రావును గెలిపిస్తే ఇప్పుడు ఆరు వేలు వచ్చే రైతు బంధు పదహారు వేలు ఇస్తమని, ఇరవై నాలుగు గంటల కరెంటు కూడా ఉంటుందన్నారు. సౌమ్యుడు, ప్రజలకు అందుబాటులో ఉండే దివాకర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కెసిఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ భానుప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద రెడ్డి, టిబిజికెఎస్ సంఘం అధ్యక్షుడు బి.వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్, మాజీ మంత్రి బోడ జనార్ధన్, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### సింగరేణి కార్మికులకు కొత్త హామీని ఇవ్వని ముఖ్యమంత్రి

సింగరేణి కార్మికులకు కేసీఆర్ ఏమైనా ఉపయోగపడే కొత్త హామీలు ఇస్తారని ఆశ పడ్డ నల్ల సూర్యులకు ముఖ్యమంత్రి ఏ ఒక్క కొత్త హామీ కూడా ఇవ్వక పోవడంతో సభకు హాజరైన సింగరే కార్మికులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. కోల్ బెల్ట్ ప్రాంతం ఉన్న బెల్లంపల్లి, చెన్నూర్‌లలో చెప్పినట్లుగానే సింగరేణి కార్మికులకు 32 శాతం లాభాల వాటా, దీపావళి బోనస్ ఇతర అన్ని తమ ప్రభుత్వ ఘనతగా పాత విషయాలు చెప్పారు.

# కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో..

(మొదటిపేజీ తరువాయి)

టికెట్ వచ్చిందన్నారు. జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసి రైతుల ఆదాయం, ఎగుమతులను పెంచి పసుపుపై పరిశోధనలు చేయిస్తామన్నారు. నాణ్యమైన పసుపు సాగుకు ప్రోత్సహిస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాలోని బీడి కార్మికుల కోసం 500 పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని ప్రకటించారు. బిజేపి అధికారంలోకి రాగానే గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేకంగా గల్ఫ్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎంఐఎం రజాకార కోసం సీఎం కేసిఆర్ తెలంగాణ విమోచన దినాన్ని జరిపించడం లేదని విమర్శించారు. త్యాగాల ఫలితంగా వచ్చిన రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్ చేసిన అక్రమాలు అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపిస్తామన్నారు. రాష్ట్రాన్ని సాధిస్తే దళిత సీఎంను చేస్తానని ప్రకటించిన కేసిఆర్ ఇచ్చిన హామిని మార్చాలని తాము అధికంరలోకి వస్తే బీసీ సీఎంను చేస్తామని ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోడి పెట్రోల్‌పై కస్టమ్ తగ్గించిన రాష్ట్రంలో కేసిఆర్ జీఎస్టీని తగ్గించలేదని తాము అధికారంలోకి వస్తే పెట్రోల్ ధరలను తగ్గిస్తామన్నారు. బిజేపిని అధికారంలోకి వస్తే రైతులను ఆదుకోవడం కోసం క్వింటాలుకు రూ.3100 చెల్లించి కోనుగోలు చేస్తామన్నారు. అదేవిధంగా బైల్డ్ రైస్ ను సైతం కోనుగోలు చేస్తామన్నారు. ఉజ్వల యోజన కింద మహిళలకు 4గ్యాస్ సిలిండర్లును ఉచితంగా ఇస్తామన్నారు. కేసిఆర్ డబ్బులు ఇచ్చిన వారికే మంత్రి పదవులు కట్టబెట్టాడని ఎద్దేవ చేశారు. కేసిఆర్ హయాంలో మియాపూర్ భూములు కబ్జా చేశారని, చేవెళ్లలో 1000 కోట్ల భూములు ఆక్రమించారని, ఔటర్‌రింగ్ రోడ్‌లో స్కాం, కల్వకుంట్ల కవిత మద్యం దందా నిర్వహించి కోట్లు సంపాదించారని చెప్పారు. బిజేపి అధికారంలోకి వస్తే 2లక్షల 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, పరిక్ష పత్రాలను లీకేజి చేసిన వారికి జైలుకు పంపుతామన్నారు.




ఈసభలో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజయ సంకల్పం తీసుకుని ఆర్మూర్, బాల్కొండ నుంచి పోటీ చేస్తున్న పైడి రాకేష్ రెడ్డి, ఏలేటి అన్నపూర్ణమ్మలను భారి మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈసభలో పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, బాల్కొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ, జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మి నరసయ్య, నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, లోక భూపతిరెడ్డి, పెదొల్ల గంగారెడ్డి, కంచెట్టి గంగాధర్, జివి నర్సింహారెడ్డి, పాలెపు రాజు, ఆకుల రాజు, అల్జాపూర్ గంగాధర్, జెస్సు అనిల్, ద్యాగ ఉదయ్, రోహిత్‌రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి సతీమణి రేవతి రెడ్డి, కుమార్తె సుచరిత రెడ్డి, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిజేపి సభకు భారీగా జనం...

ఆర్మూర్ పట్టణం పెర్కిట్‌లో నిర్వహించిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సభకు నియోజకవర్గం నుంచి భారీగా జనం తరలివచ్చారు. ఈ సభలో ఏర్పాటు చేసిన టెంట్లు నిండిపోవడంతో ఖాళీ స్థలంతో పాటు రోడ్డు వరకు మహిళలు, యువకులు, రైతులు వేలాదిగా నిలుచున్నారు. బిజేపి సభకు బారీగా జనం తరలివచ్చి విజయవంతం చేయడంతో బిజేపి శ్రేణులలో నూతన ఉత్సాహం వచ్చింది.

## అభివృద్ధిని విస్మరించిన గంగుల..

కొత్తపల్లి, నవంబర్ 24 (మనం న్యూస్): కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించిన గంగుల కమలాకర్ తనను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా వ్యవహరించిన గంగుల వల్ల నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదన్నారు. శుక్రవారం కొత్తపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బండి మాట్లాడుతూ మంత్రి కెటిఆర్, గంగుల కమలాకర్‌లు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించుకుని కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన ఐటి టవర్లలో కంపెనీలు లేక తొండలు గుడ్లు పెడుతున్నాయని విమర్శించారు. ఐటి టవర్‌కు ఒక్క కొత్త కంపెనీని తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేని దద్దమ్మ గంగుల అని వ్యాఖ్యానించారు. యాదవులకు గొర్రెలు అందిస్తామని నమ్మించి ఒక్కొక్కరి వద్ద 46వేల రూపాయల చొప్పున డిపాజిట్ చేయించుకుని గొర్రెలు అందించకుండా మోసానికి పాల్పడ్డ చరిత్ర బిఆర్ఎస్ నాయకులదన్నారు. నియోజకవర్గంలో చేనేత బంధు ఇచ్చి ఆదుకుంటామని హామీనిచ్చి మోసం చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే బిఆర్ఎస్ అవినీతి, అక్రమాల లెక్క తేలుస్తానని బండి స్పష్టం చేశారు. కబ్జాల చరిత్ర ఉన్న బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో మట్టి కరిపించి, కమలం పువ్వుపై ఓటు వేసి తనకు ఘన విజయాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

(మొదటిపేజీ తరువాయి)

చింతకుంట్ల, బూర్గులతండా, సోమారం, పెంచికల్‌దిన్నే, కల్లూరు, ముకుందాపురం, యల్లారం, దాచారం, మేడవరం, బక్కయ్యగూడెం, పత్తేపురం, వైకుంటాపురం, జానల్‌దిన్నె, దిర్శించర్ల, కందులవారిగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్న ప్రతిగ్రామంలో ఊహించని విధంగా ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున హజరై ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ మానిఫ్యాస్టోలో ఇచ్చిన 6గ్యారంటీ పథకాలు ప్రజలు మెచ్చిన సంక్షేమ పథకాలుగా ఉండి కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. 9సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని సీఎం కేసీఆర్‌కు ప్రజలు వీఆర్ఎస్ ఇస్తారని, అభివృద్ధి పేరుతో తెలంగాణ సంపధను దోచుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు అన్ని వర్గాల ప్రజలు నవంబర్ 30న జరగనున్న పోలింగ్ రోజు హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హమీలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొణతం వెంకటరెడ్డి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, ముఖ్యకాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.



## రేపే రాజస్థాన్‌లో పోలింగ్..

జైపూర్, నవంబర్ 24 : రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 200 అసెంబ్లీ స్థానాల్లో 199 స్థానాలకు ఆదివారం పోలింగ్ జరగనుంది. కరన్‌పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్ సింగ్ కూనర్ సెప్సిస్ కన్నుమూయడంతో ఆ స్థానం ఎన్నికలు వాయిదా పడ్డాయి. రాజస్థాన్ వ్యాప్తంగా 51,507 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 5.26 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 200 సీట్లలో 34 స్థానాలు ఎస్టీ, 25 స్థానాలు ఎస్సికి కేటాయించారు. పోటీ ప్రధానంగా కాంగ్రెస్-బిజెపి మధ్య నెలకొంది. కాంగ్రెస్ పార్టీ తరపున ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సిఎం అశోక్ గెహ్లాట్, ఇతర నేతలు ఎన్నికల సభల్లో ప్రచారం చేశారు. బిజెపి తరపున పిఎం నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత, కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, రాజ్నాథ్ సింగ్లు ప్రచారం చేశారు.

# మైనర్ బాలికపై ఉపాధ్యాయుడి లైగింక వేధింపులు

- ఉపాధ్యాయుడికి దేహశుద్ది
- 15 రోజుల క్రితం చెప్పిన పట్టించుకోని హెచ్ఎం
- తమను బెదిరించారని బాలికల ఆరోపణ
- పోలీసుల అదుపులో ఉపాధ్యాయుడు



ఆర్మూర్,నవంబర్24(మనంన్యూస్):ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లోని బాలికల ఉర్దు మీడియం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఇబ్రహీం మైనర్ బాలికలను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆంధోళనకు దిగారు. వివిరాలు ఇలా ఉన్నాయి. పెర్కిట్లోని బాలికల ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఇబ్రహీం అనే ఉపాధ్యాయుడు గత ఎనిమిదేళ్లుగా పని చేస్తున్నాడు. గత కొన్ని రోజుల నుంచి 5వ తరగతి చదువుతున్న మైనర్ బాలికలను లైగింకంగా వేధిస్తున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు, మైనార్టి యువకులు పెద్ద సంఖ్యలో పాఠశాలకు తరలివచ్చారు. బాలికలను లైంగికంగా వేధిస్తున్నట్లు ఆరోపణ ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు ఇబ్రహీంను దేహశుద్ది చేశారు. 15 రోజుల క్రిందట ఉపాధ్యాయుడు లైంగికంగా వేధిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు ఆసియా సుల్తానా కు చెప్పిన పట్టించుకోలేదని బాలికలు, విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పారు. ఫిర్యాదు చేయగానే హెచ్ఎం పరిష్కరించకుండా బెదిరించారన్నారు. విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాదేన్నారు. లైంగికంగా వేధిస్తున్నడని బాలికలు చెప్పడంతో పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యాయురాలు ఆసియా సుల్తానాను విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీశారు. విషయం పోలీసులకు తెలియడంతో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు పాఠశాలకు చేరుకొని అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. లైంగికంగా వేదించాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు ఇబ్రహీంను పోలీసుల అదుపులో తీసుకుని స్టేషన్ కు తరలించారు. సంఘటన స్థలానికి ఏంఈవో రాజగంగారాం చేరుకుని ఇరు వర్గాల నుంచి వివరణ తీసుకుని జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చారు.



# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి డా. కవ్వంపల్లి సత్యనారాయణ



శంకరపట్నం, నవంబర్24(మనం న్యూస్):ఒక్కసారి అవకాశం ఇస్తే మానకొండూరు నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తానని మానకొండూరు కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శంకరపట్నం మండలం చింతగుట్ట, అంబాల్ పూర్, మొలంగూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంపదను ప్రజలకు పంచకుండా పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో దొరలు పంచుకుతిన్నారని కాళేశ్వరం నిర్మాణం పేరిట లక్ష కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు,దళితుడిని సీఎం చేసానని మోసం చేసిన సీఎం కేసీఆర్ దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని ఎగనామం పెట్టినారనిఇంటికో ఉద్యోగం ఇస్తామని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ అని నాడు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రమాణ స్వీకారం రోజున దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ఫైలు పై సంతకం పెట్టి ఇచ్చిన మాటను అమలు చేశారని తెలిపారు.కాంగ్రెస్ ఇప్పుడు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కూడా అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే అమలు చేస్తామన్నారు,రాష్ట్ర సంపద ప్రజలందరికీ పంచబడాలని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ 6 గ్యారంటీ హామీలను ప్రకటించారని ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ అధికారం లోకివస్తేనే పేదలకు ఇంటి స్థలాలు ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల సాయం అందుతుందివడ్డీలేని రుణాలు, పావలా వడ్డీ రుణాలు, మద్దతు ధర, కల్లాల వద్ద ధాన్యం కొనుగోలు, రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే మానకొండూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతూ నియోజకవర్గ ప్రజలకు సేవకునిగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ చంద్రమౌళి, దుర్గపు తిరుపతి యువజన కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణలో కుటుంబ పాలన కేంద్రంగా దోపిడీ

- తెలంగాణలో వనరులను దోచుకుంటున్న కెసిఆర్ కుటుంబం
- సంధ్యారాణి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేషనల్ కౌన్సిల్ నెంబర్ గుజ్జుల రామకృష్ణారెడ్డి



గోదావరిఖని,నవంబర్ 24(మనంన్యూస్): తెలంగాణలో కుటుంబ పాలన కేంద్రంగా దోపిడీ జరుగుతుందని, పాలనలో ఎటువంటి మార్పులు జరగడం లేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల రామకృష్ణారెడ్డి కెసిఆర్ పాలన తీరుపై అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్టీపీసీలోని ఓ ప్రైవేట్ రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్నవనరులను కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని విమర్శించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి చెప్పేధైర్యం లేనటువంటి నాయకులు టిఆర్ఎస్ పార్టీలో ఉన్నారని ఆరోపించారు. కాళేశ్వరం, చేవెళ్ల, ప్రాణహిత ప్రాజెక్టుల కాంట్రాక్టర్లు ఎవరో అందరికీ తెలుసని అన్నారు. తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లకు ప్రాజెక్టులు అప్పగించడం ఏంటని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజల ఆకాంక్ష, గౌరవం, సంక్షేమం కోసం ఆనాడు తెలంగాణ ఉద్యమంలో బిజెపి పార్టీ పాల్గొని తెలంగాణ ఏర్పాటుకు సహకరించిన అతిపెద్ద పార్టీ బిజెపి అని అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశం కల్పిం చారని అధికారంలో ఉన్న పార్టీలు ఏం చేశారో మీరందరూ చూసే ఉంటా రని పేర్కొన్నారు. గెలిచిన 5 ఏళ్ల కాలంలో స్థానిక ఎమ్మెల్యే ఏమీ అభి వృద్ధి చేశారో ప్రజలందరూ చూశారని,మరోసారి అవకాశం ఇస్తే రామగుండంలో ఎటువంటి పరిస్థితులకు దారితీస్తాయో ఊహించలేమని విమర్శించా రు. సర్పంచ్ స్థాయి నుంచి జెడ్పిటిసి వరకు ఓటమి లేకుండావరు సగా గెలుస్తున్న రామగుండం నియోజక వర్గం ఆడబిడ్డ కందుల సంధ్యా రాణి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి సంధ్యారాణి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# తెలంగాణలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహ రావు





వేములవాడ, నవంబర్, 24 ,(మనం న్యూస్ )తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడవసారి రాబోయేది బిఆర్ఎస్ప్రభుత్వమేనని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహరావు అన్నారు .ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలు పు,కారు జోరును ఎవరు ఆపలేరని తేల్చి చెప్పారు.శుక్రవారం పట్టణంలోని సంగీత నిలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు,ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలతో సీఎం కేసీఆర్ పర్యటన విజ యవం తం చేసే పలు అంశాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్య క్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్,ఎమ్మెల్యే రమేష్ బాబు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్న ఒక కుటుంబం అని,ఎన్నికల్లో పార్టీ కుటుంబ సభ్యులంతా కలసి కారు గుర్తు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.వచ్చే 5 రోజులు పార్టీ శ్రేణులు నా కోసం కష్టపడితే 5ఏండ్లు నేను మీ కోసం కష్టపడతానని హామీ ఇచ్చారు.ఈ నెల 26న వేములవాడ పట్టణంలో జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి

- ఆరెపల్లికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

తిమ్మాపూర్, నవంబర్ 24(మనం న్యూస్):మానకొండూర్ నియోజకవర్గంలో బిజెపి ప్రజా దీవెన యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ కు ప్రజల నుండి విశేష ఆదరణ, మద్దతు లభిస్తోంది. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లంతకుంట మండలం వంతడుపుల, రహీంఖాన్ పేట, వెల్జిపూర్, తదితర గ్రామాల్లో ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూబిజెపి మేనిఫెస్టోలో ప్రకటించిన మోదీ గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిజెపికి మద్దతు ఇచ్చి పువ్వుగుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులతో పాటు పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అలుగునూర్‌లో రసమయికి జన నీరాజనం

తిమ్మాపూర్, నవంబర్ 24 (మనం న్యూస్):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ (8వ డివిజన్) గ్రామంలో మానకొండూరు బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ కు ప్రజలు స్వాగతం పలికారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రస మయి బాలకిషన్‌కు డప్పు -చప్పులతో, ఒగ్గు కళాకారుల నృత్యాలతో, బతుకమ్మలతో ఆట-పాటలతోఘన స్వాగతంతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ... కాంగ్రెస్, బిజెపి మాయ మాటలు నమ్మవద్దని మోసపోతే గోసపడతామని, మళ్లీ అంధకారం అవు తుందని, తెలంగాణ కోసం పుట్టిన బిఆర్ఎస్ పార్టీని విస్మరించరాదని, కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోస్థానిక కార్పొరేటర్ సల్లశారద-రవీందర్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, వైస్ ఎంపీపీఎల్. వీరారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండలం బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాప శ్రీని వాస్ రెడ్డి, నాయకులు గడ్డంనాగరాజు, సల్ల మహేందర్,దాసం కమ లాకర్ తో పాటు పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక క్షేత్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మిస్తా

- కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడుతా...
- ఎన్టీపీసీ గేట్ మీటింగ్‌లో మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని,నవంబర్ 24(మనంన్యూస్): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించి తీరుతానని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం ప్రజాదీవెన పాదయాత్రలో భాగంగా ఎన్టీపీసీ కాంట్రాక్టు వర్కర్స్ గేట్ మీటింగ్ లో పాల్గొన్న రాజ్ ఠాకూర్ మాట్లాడారు...గత పది సంవత్సరాలుగా కాంట్రాక్టుకార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, బ్రతుకు భారంగా మారి వేదన పడుతున్న కాంట్రాక్టు కార్మికులసమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు.కార్మి కుల సమస్యలపై బీఆర్ఎస్ పాలకులు మొసలి కన్నీరు కార్చి ఒదే తప్పితేఎక్కడ కూడా స్పందించి, సమస్యల పట్ల పరిష్కారం చూపి న పాపాన పోలేదని అన్నారు. ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా చేయి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.కార్మికుల సమస్యల పరిష్కారం కొరకై ఎక్కడికైనా వెళ్తానని,ఎవరితోనైనా పోరాడుతానని హామీ ఇచ్చారు.మార్పు రావాలంటే కాంగ్రెస్ గెలవాలని,నవంబర్ 30న జరిగే ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టుకార్మికుల జేఏసీ యూనియన్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలతో పాటు అధిక సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఈటల గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు



వీణవంక-నవంబర్ 26(మనంన్యూస్) :హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ శాసనసభ ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్,గజ్వేల్ నియోజకవర్గాల నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని మండలంలోని బిజేపీ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ అఖిల్ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మి కుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కందుగుల గ్రామమాజీ సర్పంచ్ ఎండి నూరుల్ల,వలి మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



వీణవంక, నవంబర్ 24 (మనం న్యూస్):మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చాడ రాజేందర్‌రెడ్డి తో పాటు సుమారు 50మంది కార్యకర్తలు రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ,ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరగా వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. బిఆర్ఎస్ పార్టీ సీఎం కెసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని, హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డితోనే సాధ్యమని మంత్రి మహమూద్ అలీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి,సింగిల్‌విండో డైరెక్టర్ కామిడి కావ్య శ్రీనివాస్‌రెడ్డి,జీడివెంకటస్వామి,పొరెడ్డితిరుపతిరెడ్డి తదితరులుపాలొన్నారు

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన తేజస్ విద్యార్థులు



కొత్తపల్లి నవంబర్ 24 (మనం న్యూస్) : ఈనెల 23 బుధవారం రోజున సెయింట్ జాన్స్ హై స్కూల్ కరీంనగర్లో నిర్వహించబడిన జిల్లా స్థాయి ఖో.ఖో క్రీడల పోటీలలో తేజస్ డిఫెన్స్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయినట్లు తేజస్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ సతీష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఓ. రాజు, పి నందకిషోర్, ఎస్ రుషిక్ లు జిల్లా స్థాయి క్రీడలలో ప్రతిభ చూపించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపీక కావడం పట్ల ఎంతో గర్వకారణంగా ఉందని రాబోయే రోజుల్లో విద్యార్థులుమరెన్నో విజయాలు సాధించి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆశిస్తున్నట్లు వారికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు.

## నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

జ్యోతి నగర్, నవంబర్ 24, (మనం న్యూస్):రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ నోడల్ అధికారి ఏ.ఆర్.ఓ. జ్యోతి ఆధ్వర్యంలో పోస్టల్ బ్యాలెట్ ఫారం 12డి దరఖాస్తు చేసుకున్న 22 మంది ఆబ్సెంట్ ఓటర్ ఎమర్జెన్సీ సర్వీస్(ఏవీఈఎస్) ఉద్యోగులకు నవంబర్ 24, 25, 26 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సెంటర్ రామగుండం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్, ఎలక్షన్ డ్యూటీ ఫారం12 ద్వారా ఓటు దరఖాస్తు చేసుకున్న 597 మంది ఉద్యోగులకు నవంబర్ 25, 26 తేదీలలో ఈ.డి.సి. ఎన్.టి.పి.సి. ఆడిటోరియం హాల్లో పోలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సెంటర్ లలో ఓటర్లు ఉదయము 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారి యొక్క ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని, ఓటర్లు, నామినేషన్ అభ్యర్థులు, వారి పోలింగ్ ఏజెంట్ లు హాజరు కాగలరని తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే సంజీవరావు



మంచిర్యాల, నవంబర్ 24 (మనం న్యూస్ ):చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సొతుకు సంజీవరావు శుక్రవారం గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేతల సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. సొతుకు సంజీవరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1983 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున గెలిచి అప్పటి కాంగ్రెస్ వరుస విజయాలకు పగ్గం వేసారు. ఆ తర్వాత ఎన్‌టి.రామారావు రాజకీయ సంక్షోభ సమయంలో 1985లో నాదెండ్ల భాస్కరరావు కూటమిలో చేరారు. అనంతరం 1994లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి అప్పటి తెలుగుదేశం అభ్యర్థి బోడ జనార్ధన్ చేతిలో ఓడిపోయారు. తర్వాత ఆయన రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం లేదనే చెప్పాలి. తిరిగి ఇప్పుడు బిఆర్ఎస్‌లో చేరి రాజకీయాల్లోకి పునఃప్రవేశం చేశారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయానికి సూచికలు

తిరుమలగిరి, నవంబర్24(మనం న్యూస్)ః రాష్ట్రంలో పది సంవత్సరాలల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పతకాలే మళ్లీ రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయానికి సూచికలు అని రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మది బిక్షం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లడుతూ నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండల పరిధిలోని పోట్లపహాడ్, పెన్పహాడ్, లింగాల గుడెపుకుంట తండాలకు చెందిన 200 మందికిపైగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, ఎంపీటీసీ జులకంటి వెంకట్‌రెడ్డి, గద్దల నాగరాజు, సుధీర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, సురభి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చందర్‌ను గెలిపిస్తే రామగుండం సమస్యలు పరిష్కరిస్తా

- ఎన్నికలు వచ్చినపుడు ఆగమాగం కావద్దు
- అభ్యర్థి గుణగణాలు చూసి ఓటు వేయాలి
- సిఎం చంద్రశేఖర్ రావు



గోదావరిఖని, నవంబర్ 24 (మనంన్యూస్):రాబోయే ఎన్నికల్లో కోరుకంటి చందర్‌ను గెలిపిస్తే రామగుండం నియోజకవర్గం సమస్యలు పరిష్కారిస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినపుడు ఆగమాగం కావద్దని, అభ్యర్థి గుణగణాలు, పార్టీ చూసి ఓటు వేయాలని, కారు గుర్తుకు ఓటు వేసి కోరుకంటి చందర్ ను ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమన్నారు. యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేసిందన్నారు. సింగరేణిని నాశనం చేసిందే కాంగ్రెస్ అని, చేతకాక సింగరేణిని కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా పుట్టించిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. సింగరేణి తెలంగాణ కొంగు బంగారమని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కార్మికులను కంటికి రెప్పలాగా కాపాడుతున్నామని, సింగరేణి కార్మికులకు లాభాల వాటా పెంచామని తెలిపారు. సింగరేణీలో 15 వేల మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించామన్నారు. సింగరేణిని మరింత ముందుకు తీసుకుపోతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపి వెంకటేష్ నేత, ఎమ్మెల్సీ మధుసూధనాచారి, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్ రావు, నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, జడ్పిటిసి సభ్యులు ఆముల నారాయణ, టిబిజికేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, మిరియాల రాజిరెడ్డి, మూల విజయరెడ్డి,కౌశికహరి, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



లక్షెట్టిపేట్, నవంబర్ 24, (మనం న్యూస్) : పట్టణంలోని వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్స్కు ఆటపాటలతో స్వాగతం పలికారు. ఈకార్యక్రమానికి కళాశాల చెర్మెన్ రమేష్ చంద్ జైన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాలేజీకి వచ్చిన ఫ్రెషర్ విద్యార్థులందరినీహృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాము. మీకు సాధ్యమైనంత ఉత్తమమైన బోధనా వనరులు, ఆచరణాత్మక ఎక్స్పోజర్ శిక్షణా పద్ధతులతో సన్నద్ధం చేయడానికి మేము సాధ్యమైన ప్రతిదానిని అందజేస్తున్నామని తెలిపారు. తద్వారా మీరు మీ జీవితాన్ని, వృత్తిని సవాలుతో కూడిన ప్రపంచం కోసం రూపొందించుకోగలుగుతారని విద్యార్థులకు వివరించారు. కళాశాలలో, విద్యార్థులు వారి జీవితకాలం కోసం నిధిగా ఉండేలా మనస్సులను ప్రేరేపించడం, వారి మేధో సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. మేము సామాజిక విలువలు, వ్యక్తిగత శ్రేష్ఠత,ఇతరుల పట్ల సూత్రాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్‌లు చక్రపాణి, అభినయ్,వెంకట్,అధ్యాపకులు లింగయ్య,బాబీ,తిరుపతి,కిషోర్,విజయ్,కుమార్,నవీన్,మాధురి,సంగవి,మహేశ్వరీ,విద్యార్థులతల్లితండ్రులుపాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 24 (మనం న్యూస్): సిఎం కెసిఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. వేములవాడలో ప్రణాళిక సంఘ వైస్ చైర్మన్ బి.వినోద్ కుమార్, బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు, శుక్రవారం సంగీత నిలయంలో ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులతో కలిసి గ్రామ, అనుబంధ శాఖల అధ్యక్షు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రకరకాల క్లిష్టమైన సవాళ్ళను ఎదుర్కోవాలని ఈ సమయంలోనే అందరం రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలన్నారు. వచ్చే ఆరు రోజులు కీలకమని, క్షేత్ర స్థాయి నుండి నివేదికలు తెప్పించుకుని ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో గుర్తించి వాటిని సమన్వయంతో సరిదిద్దుకోవాలన్నారు. గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు పటిష్టంగా ఉండాలని సూచించారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, గత పది సంవత్సరాల్లో వేములవాడ నియోజకవర్గంలో జరిగిన దేవస్థాన అభివృద్ధి, మండలాల్లో రోడ్ల నిర్మాణాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఎల్లంపల్లి నీళ్ళ ద్వారా పెరిగిన సాగు, రైతు బంధు, రైతు భీమా, విద్య, వైద్యం, పెన్షన్లు, కొత్తగా రానున్న సంక్షేమ పథకా లను ప్రజలోకి లోతుగా క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లాలన్నారు. ఈ నెల 26న జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ అక్కడక్కడ కొన్ని సమన్వయ లోపాలున్నాయని వాటిని సరిదిద్దుకొని రానున్న వారం రోజులు కష్టపడి ప్రతి పక్షాల విమర్శలను చిత్తుచేసి ఎన్నికల్లో ఘనవిజయం సాధించి కెసిఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రిని చేయడం తమ లక్ష్యంగా పనిచేయాలన్నారు. వేములవాడలో గులాబీ జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్, మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మనం బలంగా ఉండాలో, బలహీనంగా ఉండాలో ఆలోచన చేసుకోవాలన్నా రు. రానున్న ఆరు రోజులు కష్టపడి లక్ష్మినరసింహారావును గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సి పల్ చైర్మన్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మార్కెట్ కమిటీ చైర్మ న్స్, పాక్స్ చైర్మన్స్, సెస్ డైరెక్టర్లు, పార్టీ మండల అధ్య క్షులు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షు లు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన బెల్లంపల్లి విలేకర్లు

బెల్లంపల్లి, నవంబర్ 24 (మనం న్యూస్): ఈ సారి జరుగబోయే ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే అవకాశం కల్పించడంతో స్థానిక జర్నలిస్టులు శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం తమకు ఈ అవకాశం కల్పించిన ఎన్నికల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే నమ్మకం

- హామీలిస్తే అమలు చేసి తీరుతాం
- కాంగ్రెస్ రాగనే మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తా
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని,నవంబర్24,(మనం న్యూస్) : మంథని మండలంలోని దుబ్బపల్లే,బెస్తపల్లే,చిల్లపల్లే,సిరిపుర,గ్రామాలలో ఏఐసీసీ సెక్రెటరీ,ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు,రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ,వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.అలాగే ఆడబి పెళ్లికి లక్ష రుపాయలు సాయంతో పాటు తులం బంగారం,మహిళలకు నెలకు రూ.2500,ఉచిత బస్సు సౌకర్యం,రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందించి అండగా ఉంటామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ రాగానే సన్న బియ్యం,అర్హులకు రేషన్ కార్డులు ఇస్తామన్నారు.రైతు భరోసాగా 2 లక్షల రుణమాఫీ,ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి 15,000,వ్యవసాయ కూలీలకు 12,000,వరి పంటకు 500 బోనస్,గృహ జ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్,యువ వికాసం క్రింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డుల పథకాలతో పాటు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన పథకాలన్నీ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని దుదిల్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే నమ్మకం అనిహామీలిస్తే అమలు చేసి తీరుతామని ఆయన తెలిపారు.రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉంది అని, రైతులకు ఉచితంగా విద్యుత్తును కాంగ్రెస్ ప్రభుత్వమే అందించిందనీ అన్నారు.తొలి క్యాబినెట్ సమావేశంలోనే మెగా డీఎస్సీ ని ప్రకటిస్తూ ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను 6 నెలలలోనే భర్తీ చేస్తామన్నారు.కాంగ్రెస్ రాగనే మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

- ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలి
- ఈవిఎం వివిప్యాట్ నెంబర్లను పరిశీలించాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



మంథని, నవంబర్ 24 (మనం న్యూస్) : మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంథని అసెంబ్లీ నియోజక వర్గం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను,కౌంటింగ్ నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 288 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,వీటికి 25 శాతం అదనంగా బ్యాలెట్ కంట్రోల్ యూనిట్లు 40 శాతం అదనంగా వివి ప్యాట్లు కమీషనింగ్ చేస్తున్నామని అన్నారు .మంథని అసెంబ్లీ పరిధిలో 720 బ్యాలెట్ యూనిట్లు,360 కంట్రోల్ యూనిట్లు,403 వివిప్యాట్ లు కమీషనింగ్ చేయాలని ఆయన అన్నారు. ఈవిఎం యంత్రాలు కమిషనింగ్ చేసే సమయంలో ఈవిఎం వివిప్యాట్ నెంబర్లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని అన్నారు.యంత్రాలను కమీషనింగ్ చేసి సీల్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం కౌంటింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టంగా కౌంటింగ్ నిర్వహణకు ముందస్తుగా డ్రై రన్ కౌంటింగ్ నిర్వహించాలని,దానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి అవసరమైన మేర వసతులు,వేగవంతమైన అంతర్జాలం సౌకర్యం కల్పించాలని అన్నారు.కౌంటింగ్ రూములకు సిబ్బంది,ఏజెంట్లు వచ్చేందుకు వేర్వేరు దారులు,బారికేడ్లు ఏర్పాట్లు పూర్తి చేసి డ్రైరన్ కౌంటింగ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని రిటర్నింగ్ అధికారివి.హనుమా నాయక్,తహసిల్దార్‌లు, డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులు ఆలోచించి ఓటు వేయాలి

- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలి
- ఎంపీపీ కొండ శంకర్, సర్పంచ్ బూడిద మల్లేష్




మంథని,నవంబర్24,(మనం న్యూస్) : మంథని నియోజకవర్గ బహుజనులు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలని,అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని ఎంపీపీ కొండ శంకర్, నాగారం సర్పంచ్ బూడిద మల్లేష్ లు పేర్కొన్నారు.శుక్రవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో బహుజనులు ఏకమై వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆశీర్వదించి,అసెంబ్లీకి పంపాలని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని మంథని వాసులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని, వచ్చి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు తెలపడం ఆనందంగా ఉందని వారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నివసించినటువంటి రాజగృహాన్ని సందర్శించడం ఒక గొప్ప అనుభూతిని,ఆ రాజగృహం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.మంథనిలో ఉన్నటువంటి రాజ గృహం వారి సొంతానికే కాకుండా ప్రజలకు ఉపయోగపడడం లేదని వారు వాపోయారు.బహుజన వాదాన్ని ఎత్తుకున్న నాయకుడు బహుజనల ప్రయోజనాల కోసం పనిచేయకపోవడంతో ఆ వర్గానికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు స్పష్టం చేశారు.ఇప్పటికైనా బహు జనులు మేలుకొని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాలని వారు కోరారు.ఈ విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,నాయకులు మూల పురుషోత్త రెడ్డి,పర్శ శ్రీనివాస్‌లు తదితరులు,పాల్గొన్నారు.

# చల్మెడ గెలుపు కోసం చక్రం తిప్పుతున్న తుల ఉమ

- బిఆర్ఎస్‌లో చేరిన చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య





వేములవాడ, నవంబర్ 24 (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గంలో బీఅర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ సీనియర్ నాయకురాలు తుల ఉమా తనదైన శైలిలో చక్రం తిప్పుతున్నారు. తన రాజకీయ చతురతతో వ్యూహాలు రచిస్తూ అసమ్మతి నేతలను సొంత గూటికి చేర్చుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళా భారతీయ జనతా పార్టీకి కోలుకోలేని షాక్‌లు తగులుతున్నాయి. బిజెపి సీనియర్ నాయ కులు, చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ ఉద్యమకారుడిగా,చందుర్తి మండలంలో కీలక నేతగా ,తుల ఉమ ప్రధాన అనుచరుడిగా పేరున్న పెంటయ్య తన అనుచరులు, అభిమానులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శుక్రవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పెంటయ్యకు లక్ష్మి నరసింహారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరంపెంటయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేప ట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరానని, గులాబీ పార్టీతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరానని, నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు గెలుపు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తుల ఉమా మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి చల్మెడ గెలుపు ప్రతి ఒక్కరూ కోసం కష్టపడి పని చేయాలన్నారు. బిఅర్ఎస్‌తోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రజలు ఆలోచించి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాకో అవకాశమివ్వండి జెఎన్టీయు ఇంజినీరింగ్ క్యాంపస్ ఏర్పాటు చేస్తా

- బిజెపి అభ్యర్థి రఘునాథ్



మంచిర్యాల, నవంబర్ 24 (మనం న్యూస్) : మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు తనకు అవకాశం కలిపిస్తే జెఎన్టీయు ఇంజినీరింగ్ క్యాంపస్ ఏర్పాటు చేసి ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తానని బిజెపి అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లి హామీ ఇచ్చారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల బృందాన్ని ఆయన కలిశారు. మంచిర్యాల పట్టణంలోని పాఠశాలల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, ఇక్కడ అన్ని వసతులు ఉన్నా కూడా ఉన్నత విద్యకు ఇక్కడ విద్యా సంస్థలు లేకపోవడం గత పాలకుల అసమర్థతకు నిదర్శనమన్నారు. తనను గెలిపిస్తే ఇంజనీర్ క్యాంపస్ తో పాటు వివిధ ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



కరీంనగర్ కలెక్టరేట్, నవంబర్ 24 (మనం న్యూస్) :ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ10 ఏళ్ల బిఆర్ఎస్ అహంకారాన్ని పాతర వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 86 లక్షల కోట్లు అప్పులు చేసి దేశ ప్రజల మీద ప్రధానమంత్రి మోడీ భారం మోపారన్నారు. అలాగే 22 లక్షల కోట్లు ప్రజాధనాన్ని బడా పారిశ్రామిక వేత్తలకు బ్యాంకు లోన్లు కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. అది కాక మళ్ళీ బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇచ్చిందన్నారు. ఈ చర్య వల్ల పేద మధ్యతరగతి ప్రజల మీద భారం పడిందన్నారు. ఇవాళ 40 శాతం మంది ప్రజలు విద్య, వైద్యం తో పాటు తమ కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ తలపెట్టిన తప్పుడు ప్రాజెక్టులైన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 6 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, దళితులకు మూడెకరాలు ఎక్కడ ఇవ్వలేదని తెలిపారు. అలాగే పేద మధ్య తరగతికి ఇస్తామన్న డబుల్ బెడ్ రూంల హామీ హామీగానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి గాడిలో పడాలంటే ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని వేణుగోపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## మోడల్ మహిళా పోలింగ్ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలి

- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 24 (మనం న్యూస్):పోలింగ్ రోజున మహిళా, మోడల్ పోలింగ్ కేంద్రాలను అందంగా తీర్చిద్దాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఓ, డిడబ్ల్యుఓ, యంపిడిఓలతో పోలింగ్ కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటిసారి ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చే యువత కొరకు ఓటు ప్రాధాన్యాన్ని తెలిపే వాల్ రైటింగ్, చిత్రాలను ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో వివిధ పార్టీలకు చెందిన రంగులు, నమూనాలు లేకుండా జాగ్రత్తపడాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మహిళ, మోడల్ పోలింగ్ కేంద్రాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించాలని, ముగ్గులను వేయించాలని, ముఖ్యంగా మహిళా సాధికారత, గృహహింస చట్టాలు, విద్యకు సంబంధించిన పోస్టర్లు, సెల్ ఫోన్ వాడకంతో నిత్యజీవితంలో కోల్పోతున్న విషయాలను గురించి వాల్ పేయింటింగ్ లు, కొటేషన్లను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా మహిళ పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలలో వికలాంగులు, వృద్ధుల కొరకు కల్పించిన సౌకర్యాలను, ఓటర్ల కొరకు ఉచిత రవాణా సౌకర్యాలను గురించి తెలియజేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఖచ్చితంగా మంచినీరు, ఫర్నిచర్, విద్యుత్ లైట్లు ఉండేలా చూడాలని, ఎన్నికల నియావళి ఉల్లంఘన జరగకుండాచూడాలని,ఓటర్లను ఆకర్షించేలా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, ఇంచార్జి సిఈఓ పవన్ కుమార్,ఎంపిడిఓలు తదిత రులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరిగేలా పటిష్ట చర్యలు

- ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 24, ( మనం న్యూస్): శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా స్వేచ్ఛాయుత వాతవరణం లో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్ నగర్, శివనగర్, వెంకంపేట్ , పెద్దూర్, అంబేద్కర్ నగర్, నెహ్రూ నగర్, గోపాల్ నగర్, గాంధీ నగర్‌లలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను టు చేయవలసిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా క్రిటికల్ ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ ఉపేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లిక్కర్ వ్యాపారుల ఇష్టారాజ్యం..!

- రూల్స్ బ్రేక్ చేసి కష్టమర్లకు అధిక మొత్తంలో
- లిక్కర్ విక్రయిస్తున్న వైన్స్ వ్యాపారులు..!
- ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి 42 రోజులు దాటింది..!
- 52 రోజుల్లో 45,642 కాటన్ల లిక్కర్, 61,737 కేసుల బీర్ల
- విక్రయించినట్లు వెల్లడించిన అధికారులు..!
- భారీగా లిక్కర్ డంప్ ఉన్నట్లు ఆరోపణలు..!




మిర్యాలగూడ నవంబర్ 24, (మనం న్యూస్) : అసెంబ్లీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నప్పటికీ మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వైన్స్ వ్యాపారులు ఎక్సైజ్ రూల్స్ ను తుంగలో తొక్కి కస్టమర్లకు అధిక మొత్తంలో లిక్కర్, బీర్లను విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ నెల 23 వ తేదీన పట్టణంలోని ఓ వైన్స్ నుంచి ఓ బస్తాల్లో లిక్కర్ ను తీసుకెళ్లడం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. లిక్కర్, బీర్లు కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు బిల్ ఇవ్వాలన్న రూల్ ఉన్న వైన్స్ వ్యాపారులు ఏనాడు అమలు చేసింది లేదు. ఎక్సైజ్ ఆఫీసర్లు సైతం కస్టమర్లకు రశీదు ఇచ్చే విషయమై పట్టించుకున్నది లేదు. ఇదే అదునుగా వైన్స్ వ్యాపారులు లిక్కర్ స్టాక్, సేల్స్ రికార్డులను తారుమారు చేసి తమ పరిధిలో ఉన్న బెల్టు షాపులకు, ఎన్నికల సమయాల్లో ను గుట్టుగా అడ్డగోలుగా లిక్కర్ సప్లై చేస్తుంటారనేది బహిరంగ రహస్యం. సాధారణ రోజుల్లో 50 నుంచి 60 శాతం లిక్కర్ బెల్ట్ షాపులోనే సేల్ అవుతున్నట్లు సమాచారం.

### 1.3 లక్షల కాటన్ల లిక్కర్, బీర్ల సేల్స్..!

మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మిర్యాలగూడ పట్టణం, మండలం సహా, వేములపల్లి, దామరచర్ల, మాడుగులపల్లి, అడవిదేవులపల్లి లో కలిపి మొత్తం 26 వైన్స్ లు, టౌన్ లో ఆరు బార్లు ఉన్నాయని ఆఫీసర్లు తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి ఈనెల 21వ తేదీ వరకు ఇక్కడి వైన్స్ ల ద్వారా 45, 642 కాటన్ల లిక్కర్, 61,637 కాటన్ల బీర్లు(1,07379) సేల్ అయినట్లు అధికారులు వెల్లడించారు. అయితే గతనెల అక్టోబర్ 10వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమలై ఈ నెల 21వ తేదీ నాటికి 42 రోజులు దాటింది. ఈ నేపథ్యంలో అనధికారికంగా నిర్వహించే బెల్ట్ షాపులను మూసివేసింది తెలిసిందే. ఈ తరుణంలోనూ సదరు లోకల్ వైన్స్ వ్యాపారులు సాధారణ రోజుల మాదిరిగానే లిక్కర్ సేల్స్ చూపించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### నిత్యం 49,254 వేల మందికి పైగా లిక్కర్ సేవించిండ్రా...గుట్టుగా స్టాక్ డంప్ చేసిండ్రా..?

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 2,31,391 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 113,911 మంది పురుష ఓటర్లు ఉన్నారు. స్థానికేతరులు లోకల్ కు వచ్చి తాగే వారిని కలుపుకుంటే 1.35 లక్షల మంది మద్యం సేవిస్తున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. అక్టోబర్ నుంచి ఈ నెల 21వ తేదీ వరకు ( 5,47,707 ఫుల్ బాటిల్స్) 7, 40,844 బీర్లు) అమ్మినట్లు లోకల్ ఎక్సైజ్ అధికారులు వెల్లడించిన గణాంకాలను బట్టి తెలుస్తోంది. సగటున 2 బీర్లు, 4 క్వార్టర్లను నిత్యం 49,254 మంది 52 రోజుల పాటు 25.61 లక్షల మంది సేవించినట్లు లిక్కర్ సేల్స్ గణాంకాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఈ లెక్కన నిత్యం 40శాతం మంది లోకల్, 18.7 శాతం మందికి పైగా నాన్ లోకల్ ప్రజలు 58.7 శాతం మంది, ఈ లిక్కర్ ను సేవించారా లేక అక్రమంగా గుట్టుగా డంప్ చేసిండ్రా అనేది సేల్స్ బిల్లులను పరిశీలిస్తే లిక్కర్ విక్రయ బాగోతం బయటపడనుంది. ఉన్న ఓటర్లలో సగానికి మందికి పైగా కనీసం రెండు బీర్లు, నాలుగు క్వార్టర్లను రెగ్యులర్ గా తీసుకుంటున్నట్టు ఉన్న లెక్కలు మద్యం అక్రమ విక్రయాలకు నిదర్శనంగా కనిపిస్తోంది.

# కరీంనగర్‌లో కుంభకర్ణుడికి.. సామాన్యునికి మధ్య యుద్ధం

- అవినీతి పాలనను అంతమొందించాల్సిన బాధ్యత ప్రజలదే..
- స్మార్ట్ సిటీ పనుల అవకతవకలపై ఇంత కాలం బండి ఎందుకు మౌనంగా ఉన్నారు..?
- గ్రానైట్ అక్రమాలపై ఉవ్వెత్తున లేచిన బండి.. ఎందుకు చప్పున చల్లారారు..?
- కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్



కరీంనగర్, నవంబర్ 24, (మనం న్యూస్): కరీంనగర్‌లో జరుగుతోన్న ఎన్నికల పోరు రాక్షస రాజు కుంభకర్ణుడు, సామాన్య మానవునికి మధ్య జరుగుతోంది.. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి మంత్రిగా వ్యవహరించిన గంగుల కమలాకర్ నియోజకవర్గంలో చేసిన అక్రమాలు, అవినీతి పాలనను అంతమొందించాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంది.. కాంగ్రెస్‌కు వస్తోన్న ప్రజాదరణను చూసి ఓర్వలేని బిజెపి అభ్యర్థి బండి సంజయ్, బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్‌లు చీకటి దోస్తానాను కొనసాగిస్తున్నారు.. నగరంలో స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి చోటుచేసుకుందని ఆరోపిస్తున్న బండికి, ఇంత కాలం అవి కనిపించలేదా..? ఎంపిగా ఎన్నికయ్యే ముందు కరీంనగర్‌లో గ్రానైట్ అక్రమాలపై పోరు చేస్తానని ఉవ్వెత్తున లేచిన బండి, అనంతరం ఎందుకు చప్పున చల్లారారు.. ఇందులో మతలబేంటో ఆయనే వివరించాలి.. గ్రానైట్ సంస్థల నుంచి ముడుపులు అందాయా..? లేక లోపాయికార ఒప్పందాలు చేసుకున్నారా..? ఈ తతంగాలన్నీ చూస్తుంటే గంగుల, బండిలు ఒకే తాను ముక్కలని స్పష్టం కావడం లేదా..? అంటూ కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్, మంత్రి గంగుల, బండి సంజయ్‌లపై విరుచుకుపడ్డారు. శుక్రవారం నగరంలోని కాశ్మీర్‌గడ్డ, గోదాంగడ్డ, భగత్‌గర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా గంగుల కమలాకర్, ఆయన అనుచరులు చేస్తోన్న ఆగడాలకు అంతు లేకుండా పోయిందని ఆరోపించారు. వక్ఫ్‌బోర్డు స్థలాన్ని కబ్జా చేసిన గంగుల ఆ స్థలంలో ఫామ్ హౌస్ నిర్మించుకుని, దారి వేయించుకుంటున్నారన్నారు. రైతుబజార్‌ను కూల్చివేయించి, కొత్తగా నిర్మిస్తానని చెప్పిన గంగుల రైతులను రోడ్డున పడేశారని పేర్కొన్నారు. గంగుల కమలాకర్ అనుసరిస్తోన్న వైఖరిని మైనార్టీలు, రైతులు అర్థం చేసుకోవాలని శ్రీనివాస్ సూచించారు. బండి సంజయ్ ఎంపిగా గెలిచిన నాలుగున్నరేళ్లయినా ఒక్క అభివృద్ధి పనైనా చేశారా..? అని ప్రశ్నించారు. మాట మాట్లాడితే హిందుత్వం, ధర్మమంటూ మాయమాటలు చెబుతూ హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెట్టే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బండి సంజయ్‌కు నియోజకవర్గంపైన అంత ప్రేముంటే స్మార్ట్ సిటీ పనుల్లో జరుగుతోన్న లోపభూయిష్టమైన పనుల గురించి ఇన్నేళ్లుగా ఎందుకు వ్యాఖ్యానించలేదని పురుమల్ల శ్రీనివాస్ ప్రశ్నించారు. అవినీతి అక్రమాలతో ఒకరు, మత విద్వేషాలతో మరొకరు ఓట్ల కోసం వస్తున్నారని, అలాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్‌ను ఆశీర్వదించి, చేతి గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# మజ్లిస్ కోటలో.. హస్తం హవా..!

- దూసుకుపోతున్న షేక్ అక్బర్
- జోరుగా ఎన్నికల ప్రచారం
- అన్ని వర్గాల మద్దతుతో ముందుకు
- అక్బర్ వెంటే మైనార్టీలు..
- మలక్పేట్లో పత్తాలేని పతంగి



మలక్ పేట్, నవంబర్ 24, (మనం న్యూస్): రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. అయితే హైదరాబాద్ నగరంలో మజ్లీస్ కంచుకోట అయిన మలక్పేట్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు హస్తం పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మలక్పేట్ నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీలో ఉన్నా.. ప్రధానంగా ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీల మద్యే నువ్వా.. నేనా..? అన్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీలు పోటీలో ఉన్నా నామమాత్రంగానే వాటి ప్రభావం ఉంటుందని, ఓ వర్గం ఓట్లు చీలితే తమ గెలుపు ఖాయమనే ధీమాలో ఎంఐఎం పార్టీ ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా మైనార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ను బరిలో దింపడంతో మజ్లీస్ పార్టీ అంచనాలు తలకిందులయ్యాయి. సాధారణంగా కాంగ్రెస్ పార్టీకి ఉండే ఓటు బ్యాంకుతో పాటు మైనార్టీల, బహుజనులు, దళితుల ఓట్లను తనవైపుకు తప్పుకోవడం అక్బర్కు కలిసి వచ్చే అవకాశం.

### ప్రత్యేకత చాటుకుంటున్న షేక్ అక్బర్

మలక్పేట్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించడం, కాంగ్రెస్ 6 గ్యారంటీలను, మైనార్టీ, బీసీ డిక్లరేషన్లను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు షేక్ అక్బర్ సోషల్ మీడియా ప్లాట్ ఫాంలను, మీడియా, ప్రచార సాధనాలను వినియోగించుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మలక్పేట్లో ఏళ్ల తరబడి ప్రాతినిధ్యం వహిస్తున్న మజ్లీస్ పార్టీ ఎటువంటి అభివృద్ధి చేయకపోవడంతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్కు అడుగడుగునా నీరాజనం పడుతున్నారు. రాబోయే ఎన్నికలలో అక్బర్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఇక షేక్ అక్బర్ కూడా తనదైన శైలిలో గతంలో ఎన్నిసార్లు మజ్లీస్ పార్టీని గెలిపించినా ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో పూర్తి విఫలమైందని ప్రచారంలో ప్రజలకు వివరించడంలో సఫలమవుతున్నారు. మజ్లీస్ కోటలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్న ధీమాతో అక్బర్ దూసుకుపోతున్నారు.

### అక్బర్ వెంటే మైనార్టీలు

మలక్పేట్ నియోజకవర్గంలో 60 శాతం పైగా ముస్లీం మైనార్టీ ఓటు బ్యాంకు ఉంది. గతంలో ఈ ఓట్లన్ని గంపగుత్తగా ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బలాలా ఖాతాలో పడేవి. కాని ప్రస్తుత పరిస్థితిలో చాలా మార్పు కనిపిస్తుంది. మైనార్టీలు కాంగ్రెస్ వైపే ఉన్నట్లు స్పష్టమైన సంకేతాలు అందుతున్నాయి. దీంతో మైనార్టీలు, బహుజనులు, దళితుల ఓట్లను తనవైపు తిప్పుకోవడం అక్బర్కు కలిసి వచ్చే అవకాశం. అత్యధికంగా ఉన్న డివిజన్లలో మైనార్టీ ఓటర్లను ఆకట్టుకోవడంలో షేక్ అక్బర్ సఫలం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ రూ. 4 వేల కోట్లతో ప్రకటించిన మైనారిటీ డిక్లరేషన్ను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో కాంగ్రెస్ వైపు మైనార్టీలు టర్న్ అయ్యారని చెప్పవచ్చు.

### అక్బర్ స్పీడును తట్టుకోలేకపోతున్న మజ్లీస్

మలక్పేట్లో చాపకింద నీరులా షేక్ అక్బర్ విస్తరిస్తుండడంతో మజ్లీస్ అభ్యర్థికి కంటిమీద కునుకు లేకుండా పోయింది. సొంత పార్టీ నాయకులు, కార్పొరేటర్లు కూడా అంతర్గతంగా సహకరించడం లేదన్న చర్చ జరుగుతోంది. నియోజకవర్గంలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అస్తవ్యస్త డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, ఉపాది అవకాశాలు తదితర సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. పంతంగి పార్టీ సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారు. అయిత తమ గెలుపుపై ఇంతకాలం ధీమాగా ఉన్న మజ్లీస్ నేతులు ప్రచారంలో వెనుకబడిపోయారు. ఎన్నికల గడువు దగ్గర పడుతుండం.. ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతుండడంతో అక్బర్ ప్రచార స్పీడును మజ్లీస్ అభ్యర్థి తట్టుకోలేపోతున్నారనే చర్చ ఊపందుకుంది. దీంతో మజ్లీస్ కోటలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మహేశ్వరంలో.. అందెలకే పట్టం..!

- ప్రచారంలో దూసుకుపోతున్న శ్రీరాములు యాదవ్
- సర్కారు వైఫల్యాలే అస్త్రంగా ప్రజల్లోకి
- ప్రజల్లో వస్తున్న ఆదరణ
- మహేశ్వరంపై స్పెషల్ ఫోకస్
- విజయంపై అందెల శ్రీరాములు ధీమా

మహేశ్వరం బ్యూరో నవంబర్ 24 (మనం న్యూస్): మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో ముక్కోణపు పోటీ నెలకొన్నది. ఇక్కడి నుండి గెలిచే అవకాశాలు ఎక్కవగా ఉండడంతో ఈ సీటుపై కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. బీజేపీ నుంచి అందెల శ్రీరాములు యాదవ్ బరిలో నిలిచారు. బీఆర్ఎస్ నుంచి మంత్రి సబితా ఇంద్రారెడ్డి బరిలో నిలువగా, కాంగ్రెస్ పార్టీ నుంచి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పోటీ చేస్తున్నారు. ముందునుంచి కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న మహేశ్వరంలో ఈ సారి బీజేపీ జెండాను ఎగురవేయాలన్న సంకల్పంతో అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలో సీనియర్ నేతలను కలుపుకుంటు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సారి మహేశ్వరం ప్రజలు బీజేపీని ఆదరించి తమకే పట్టం కడతారన్నధీమాలో అందెల శ్రీరాములు యాదవ్ ముందుకు సాగుతున్నారు.

### కాంగ్రెస్ కోటకు బీటలు..

నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా ఇబ్రహీంపట్నం, మలక్పేట్ నియోజకవర్గాల నుంచి విడిపోయి 2009లో మహేశ్వరం అసెంబ్లీ సెగ్మెంట్ ఏర్పాడింది. కందుకూరు, మహేశ్వరం, బాలాపూర్, సరూర్నగర్ మండలాలతో పాటు ఆర్.కే పురం, సరూర్నగర్ డివిజన్లతో నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. పునర్వభజన తరువాత ఈ సెగ్మెంట్లో రెండు సార్లు ఎన్నికలు జరిగాయి. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. అప్పట్లో పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి గెలిచి వైఎస్ రాజశేఖరరెడ్డి క్యాబినెట్లో హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2014లో టీడీపీ తరుపున తీగల కృష్ణారెడ్డి విజయం సాధించారు. అనంతరం ఆయన కారు పార్టీలో చేరారు. 2018 లో కూడా సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ కూడా సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం ఆమె కూడా కారెక్కాకి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మూడు ఎన్నికలల్లోనూ రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ ఓ సారి టీడీపీని ప్రజలు ఆదరించారు. దీంతో ఈ సారి ఎలాగైనా మహేశ్వరంలో కాషాయ జెండా ఎగురవేసేందుకు బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక వ్యూహాలతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

### ప్రభుత్వ వైఫల్యాలే అస్త్రంగా

బీజేపీ నుంచి బరిలో నిలిచిన అందెల శ్రీరాములు యాదవ్ తెలంగాణ సర్కారుపై ఉన్నవ్యతిరేకతను అస్త్రంగా చేసుకొని ప్రజల్లోకి వెళ్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. దీంతో పాటు మంత్రి సబితా ఇంద్రారెడ్డి అసమర్థతతో నియోజకవర్గం వెనుకబడిందని ఆరోపిస్తున్నారు. ఈ అంశాలను ప్రజలకు వివరిస్తూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీజేపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అన్ని వర్గాల ప్రజలకు తెలియజేస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చి అభివృద్ధి చేస్తామంటున్నారు. తనను గెలిపిస్తే మహేశ్వరం నియోజకవర్గం రూపురేఖలను మార్చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు. గెలిచిన వెంటనే బీజేపీ మేనిఫెస్టోను అమలు చేస్తామని చెబుతున్నారు.

### ప్రజల నుంచి అనూహ్య స్పందన

మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో అందెల శ్రీరాములు యాదవ్కు మంచి ఆదరణ లభిస్తుంది. ఇతర పార్టీల నేతలు నాన్లోకల్ అభ్యర్థులు కావడంతో నియోజకవర్గ ప్రజలు అందెల వైపే మొగ్గు చూపుతున్నారు. అదే విధంగా బీసీ సామాజిక వర్గం కావడం, నాదర్గుల్ వ్యాస్తవ్యుడు కావడంతో అందెల శ్రీరాములు యాదవ్కు ప్రజల నుంచి అన్యూహ్య స్పందన లభిస్తుంది. ప్రచారం సందర్భంగా నియోజకవర్గం ప్రజలు అడుగడుగునా మంగళ నీరాజనాలు పడుతున్నారు. మహేశ్వరంలో సరూర్నగర్, ఆర్.కే పురం డివిజన్లలో ఇప్పటికే ప్రజలు ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లకు పట్టంకట్టారు. ప్రస్తుతం మహేశ్వరం అసెంబ్లీ సెగ్మెంట్లో ఈ రెండు డివిజన్లలోనే అత్యధిక ఓటర్లు ఉన్నారు. ఇవే ఇప్పుడు అత్యంత కీలకం కానున్నాయి. దీంతో అందెల శ్రీరాములు గెలుపు ఖాయమనే ప్రచారం జోరందుకుంది.

### సబితా ఇంద్రారెడ్డి ఓటమి ఖాయం : అందెల



తెలంగాణలో బీఆర్ఎస్ను ఓడించేందుకు ప్రజలు డిసైడ్ అయ్యారని బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాన్లోకల్ కావడంతో ఆయన ఇక్కడి ప్రజా సమస్యలపై ఎటు వంటి అవగాహన లేదని చెప్పారు. సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీని వీ డి బీఆర్ఎస్లో చేరడంతో.. మళ్లీ కాంగ్రెస్ను గెలిపిస్తే పార్టీ మారుతారనే అ నుమానాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. అందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ లను ఓడించి బీజేపీకి పట్టకట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సారి ఎలాగైనా మహేశ్వరంలో కాషాయం జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు కమలం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధిని సాగనివ్వండి

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు



మానకొండూర్, నవంబర్ 24, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధిని సాగనివ్వాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి. రామకృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి మాయ మాటలు నమ్మవద్దని మోసపోతే గోసపడతామని, మళ్లీ అంధకారం అవుతుందన్నారు. తెలంగాణ కోసం పుట్టిన బిఆర్ఎస్ పార్టీని విస్మరించకుండా, మరోసారి మద్దతునిచ్చి ఘన విజయాన్నందించాలని విజ్ఞప్తి చేశారు. మూడోసారి బిఆర్ఎస్ అదికారంలోకి వస్తే మెనిఫెస్టోలో ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిర్విరామం గా కొనసాగాలంటే మరో సారి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి, కారు గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం



ఇల్లందకుంట, నవంబర్ 24, (మనం న్యూస్): గత రెండు రోజులుగా వాతావరణంలో మార్పులతో కురిసిన అకాల వర్షాల వల్ల ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఆరబోసిన వరి ధాన్యం తడిసిపోయింది. గురువారం రాత్రి కురిసిన వర్షాలని ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్ల కోసం సరైన కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వరి ధాన్యం కళ్లల్లోనే తడిసిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గంగులకు మద్ధతుగా పూర్తెల్ల సరోజ ప్రచారం



కరీంనగర్, నవంబర్ 24, (మనం న్యూస్): కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్‌ను గెలిపించాలని కోరుతూ 55వ డివిజన్ ఇంచార్జి పూర్తెల్ల సరోజన శుక్రవారం నగరంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గంగుల కమలాకర్‌ను గెలిపించి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని కోరారు. బిఆర్ఎస్‌తోనే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని సరోజన తెలిపారు. కాంగ్రెస్, బిజెపిల కల్లబొల్లి కబుర్లు నమ్మితే మోసపోక తప్పదని వ్యాఖ్యానించారు. గంగుల కమలాకర్‌ను మరోసారి గెలిపిస్తే కరీంనగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగి, ప్రజలకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్న సీఎం, ఎమ్మెల్యే







• నాయిని రాజేందర్ రెడ్డి

హన్మకొండ, నవంబర్ 24, మనం న్యూస్ : హన్మకొండ 8 వ డివిజన్‌లో సాబీర్ టెల్, కుమారపల్లి మార్కెట్, కుమార్ పల్లి పాలజెండా, కాంగ్రెస్ భవన్ ఎదురు గల్లి, బొమ్మల యాప చెట్టు ఏరియా, టైలర్ స్ట్రీట్, పాలజెండా, గుడిబండల్ చౌరస్తా, గుడి బండల్ గుడి రోడ్ మీదుగా సాగి ఏనుగుల గడ్డ (బూడిది గడ్డ) వద్ద ప్రజాదీవన యాత్ర కొనసాగడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వము నుండి ఎలాంటి నిధులు రావటం లేదు. ఎంతో కొంత వచ్చిన కూడా అవి సొంత ప్రయోజనాల కోసం సమకూర్చుకోవడానికే ఉయోగించుకుంటున్నారు. ప్రజలు ఎప్పుడూ నిర్బంధం భయ భ్రాంతులతో బ్రతకవలసిన దుస్థితి ఏర్పడింది. సీఎం. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాయ మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఈ నియోజకవర్గం రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల కంటే ఎంతో వెనుకబడిపోయింది. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ స్థానంలో ఉండవలసిన హనుమకొండ, వరంగల్, కాజీపేట్ సిటీ ఎంతో వెనుకబడిపోయింది. ప్రజలకు, ప్రజల ఆస్తులకు, ఇండ్ల స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో సాధించిన ప్రగతి స్వరాష్ట్రంలో ఆగిపోయింది. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన అమలు చేస్తున్నది. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీఅంబర్స్మెంట్ ఇవ్వలేదు నిరుద్యోగ యువకులకు కార్పొరేషన్ రుణాలు బందు చేసిండ్రు, హనుమకొండ నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాష్ట్రంలోనే 28 వ స్థానానికి నెట్టివేసినారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య, వైద్య సంస్థలను నిర్లక్ష్యం చేసి ప్రజలకు అక్కరకు రాకుండా వాటి పట్ల విశ్వాసము లేకుండా చేసిండు. హనుమకొండ డ్రైనేజీ కాలువలు రోడ్లమీద పారుతున్నవి. కాకతీయ యూనివర్సిటీని బ్రష్టు పట్టించారు. నగరంలోని ముఖ్యమైన ప్రభుత్వ ఖాళీ స్థలాలను ఆక్రమించుకుంటున్నారు. హనుమకొండ సిటీని డల్లాస్ చేస్తానని ఖల్లస్ చేసి పట్టణాన్ని సిరిసిల్ల, సిద్దిపేట కంటే వెనుకబడేసినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ ట్రై సిటీని కక్షతో నిర్లక్ష్యం చేసినారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివద్ధి జరుగుతుంది. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అభివద్ధి జరగాలన్నా ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే మాహలక్ష్మి, రైతు భరోసా, గహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీంలను తక్షణమే అమలు చేస్తామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు టి. మనోహర్, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, ఎస్‌జెపి ఫౌండేషన్ చైర్మన్ శ్యామల ప్రదీప్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, సీనియర్ నాయకులు పులి రాజు, డాక్టర్ పి రామకష్ణ, బాబా ఖాదర్ అలీ, సయ్యద్ మన్నన్, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నడ్డునూరి జ్యోతి, సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా సభ్యులు కొట్టేపాక రవి, సంజయ్, రవి, శీరీషా, మాజీ కార్పొరేటర్ స్వామి చరణ్, సీనియర్ దండ్రే రమేష్, ప్రకాష్, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు

• దేశం కాంగ్రెస్ వైపు చూస్తుంది..
• కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం..
• ప్రచార సభలో కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్



ధర్మసాగర్, నవంబర్ 24, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పక నెరవేరుస్తుందని, రాష్ట్రంలో అదికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో కర్ణాటక కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి, మాట్లాడుతూ ఆరు నెలల క్రితం కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 5 గ్యారెంటీ హామీలను కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి రాగానే మొదటి క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. దేశం మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తుందన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. సింగపురం ఇందిరను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాటాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామ గ్రామాన ఇప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయి తప్ప, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన డబుల్ బెడ్ రూములు ఒక్కటి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆమె అన్నారు. ఈ నెల లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని సింగపూరం ఇందిర ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, గంగారపు అమత రావు, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ రెడ్డి, నాయకులు, ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్, కార్యదర్శి మహమ్మద్ పాషా, కోఆపరేటివ్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జాలిగపు లక్ష్మి దుర్గయ్య, మండల మహిళా అధ్యక్షురాలు యామిని, వివిధ గ్రామాల శాఖల అధ్యక్షులు, యువజన సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాకో అవకాశమివ్వండి.. జెఎన్టీయు ఇంజినీరింగ్ క్యాంపస్ ఏర్పాటు చేస్తా

• బిజెపి అభ్యర్థి రఘునాథ్

మంచిర్యాల, నవంబర్ 24, (మనం న్యూస్): మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు తనకు అవకాశం కలిపిస్తే జెఎన్టీయు ఇంజినీరింగ్ క్యాంపస్ ఏర్పాటు చేసి ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తానని బిజెపి అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లి హామీ ఇచ్చారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల ఉపాద్యాయుల బృందాన్ని ఆయన కలిశారు. మంచిర్యాల పట్టణంలోని పాఠశాలల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, ఇక్కడ అన్ని వసతులు ఉన్నా కూడా ఉన్నత విద్యకు ఇక్కడ విద్యా సంస్థలు లేకపోవడం గత పాలకుల అసమర్ధతకు నిదర్శనమన్నారు. తనను గెలిపిస్తే ఇంజనీర్ క్యాంపస్ తో పాటు వివిధ ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్ళీ దళారీల రాజ్యమే

• అభివద్ధి మీ ముందే కళ్ళ ముందే...
ఒక్కసారి వివరించండి...... ఆశీర్వదించండి
• ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, నవంబర్ 24, మనం న్యూస్ : పరకాలలో జరిగిన అభివద్ధి మీ ముందే కళ్ళ ముందే ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శనీయమైన పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించామని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు అన్నారు. శుక్రవారం నడికుడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇది బీఆర్ఎస్ అభివద్ధికి, కాంగ్రెస్ అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో మళ్ళీ దళారీల రాజ్యం, పైరవీకారుల రాజ్యం తప్పదని, బీఆర్ఎస్ గెలిస్తే..రైతు బంధు ఆగదు, ధరణీ పోదు, 24 గంటలు కరెంటే, తాగునీరు, సాగునీటికి కొదువ ఉండదు అందరికీ సంక్షేమ ఫలాలు అందడం ఖాయం అని అన్నారు. 50 కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఎలా ఉంది? పదేళ్ల కాలంలో మనం ఎట్లా ఉన్నాం? ఒక్కసారి ఆలోచించండి కాంగ్రెస్ పాలనలో తాగటానికి నీళ్లు లేవు, కరెంటు లేదు, సాగునీరు లేదు, రైతులకు అష్టకష్టాలు తప్పా మరో అంశమే లేదని, ఈ రోజు తెలంగాణాలో ఈ సమస్యలన్నీ సిఎం కేసీఆర్ కషితో సమసి పోయాయని తెలిపారు. ఒక్కసారి ఆలోచించండి తెలంగాణలో అభివద్ధి, సంక్షేమం మరింత ముందుకు సాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలి

• ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ





తొర్రూరు, నవంబర్ 24, (మనం న్యూస్): కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలనలో ప్రజలకు న్యాయం, ఆదరణ ,మేలు జరగలేదని, ప్రజల చేతిలోనే మార్పు ఉందని, ప్రజలు తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మార్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభలో ముఖ్యఅతిథిగా ప్రియాంక గాంధీ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమంకై సాగుతున్న పోరాటంలో 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలను చూసి చలించిన సోనియా గాంధీ ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన అన్నార అన్నారు .వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబంలో బంధీ అయింది. నీళ్ల నిధులు నియామకాల కై సాగిన పోరాటంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులు, ఉద్యోగులు ,సకల జనులు పోరాటం చేస్తే వచ్చిన తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని అసహనం వ్యక్తం చేశారు . తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి వేరువేరు కాదని ఆ రెండు పార్టీలు ఒకటేనని ఆమె అన్నారు. బిజెపికి ఓటు వేస్తే బీఆర్ఎస్కు వేసినట్లేనని దుయ్యబటారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్కు బిఆర్ఎస్ తోనే పోటీ ఉందన్నారు. కెసిఆర్ పాలనలో భూదోపిడి, ఇసుక, ల్యాండ్ మాఫియా లిక్కర్ మాఫియా, దందాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు రాలేదని, నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబానికి అండగా ఉండవలసింది పోయి, ఆ కుటుంబాన్ని అవమానకరంగా మాట్లాడారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ, ప్రజల తెలంగాణ కాదని దొరల, దోపిడిదారుల తెలంగాణ అన్నారు. రాష్ట్రములో గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యవసర వస్తువులు పెరిగిన ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రజలపై అప్పుల భారాన్ని మోపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చిన వెంటనే మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలు ఉచిత ప్రయాణం, రైతులకు రైతు భరోసా కింద 15000 రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు, పండించిన పంట గిట్టుబాటు ధరపై 500బోనస్, గృహ జ్యోతి, ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత పథకం కింద నాలుగు వేల రూపాయల పెన్షన్, 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకాన్ని అమలు చేయబోతున్నామన్నారు. ఝాన్సీ రెడ్డి కుటుంబం పాలకుర్తి నియోజకవర్గం లో అనేక స్కూలు గ్రంథాలయాలు ప్రభుత్వ ఆస్పత్రులను స్వచ్ఛందంగా నిర్మించి ప్రభుత్వానికి ప్రజలకు అందజేశారు అన్నారు. అలాంటి మనసున్న ఝాన్సీ రెడ్డి కోడలు యశస్విని రెడ్డికి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పాలకుర్తి నియోజకవర్గం ఆమె తెలియజేశారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్ రావును పాలకుర్తి నుంచి పర్వతగిరి కి సాగనంపాలన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు పౌరసత్వం రాకుండా ఆపినా వారసత్వంతో నా కోడల్ని ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టానని, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎర్రబెల్లి చేయని అభివృద్ధిని ఐదు సంవత్సరాలలోపు అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎమ్మెల్యే కొచ్చే జీతం కూడా ప్రజాసంక్షేమం కోసం వినియోగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తీన్మార్ మల్లన్న, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ మంత్రి బలరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు కాకిరాల హరిప్రసాద్, అమ్యా నాయక్. డాక్టర్ లక్ష్మీనారాయణ, నిరంజన్ రెడ్డి, పెదగాని సోమయ్య, మేకల కుమార్, సుంచు సంతోష్, ముద్దసాని సురేష్, కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా, మండల, గ్రామ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

• బిజేపి పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన 100 మంది పార్టీ శ్రేణులు
• కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి రమేష్



వర్ధన్నపేట, నవంబర్ 24, మనం న్యూస్ : వర్ధన్నపేట మండలం ఉప్పర పల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కేసిఆర్ 2023 మానిఫెస్టో కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివద్ధి చేస్తున్నాం. టిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అరూరి రమేష్ అన్నారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మహిళ మార్చ మండల అధ్యక్షురాలు ఇళ్ళంద రాణి, తక్కలపల్లి రవీందర్ రావు, కోమాండ్ల ముకుంద రావు, అమరగొండ దూడయ్య, వడి కుమారస్వామి, ఇళ్ళందుల రాణి, లక్ష్మణ్, బీరయ్య, నాగరాజు, రవి, రాజు, మహేందర్, దేవేందర్, బాబు, రవీందర్ రాజలింగం వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

• మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు



ధర్మసాగర్, నవంబర్ 24, మనం న్యూస్ : శుక్రవారం ధర్మసాగర్ మండల మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది.

## అభివద్ధి పనులను చూసి నన్ను ఆశీర్వదించండి.... మంత్రి దయన్న

• రాయపర్తి గ్రామంలో జోరుగా సాగుతున్న ఇంటి ఇంటికి బిఆర్ఎస్ ప్రచారం



రాయపర్తి, నవంబర్ 24, మనం న్యూస్ : రాయపర్తి మండల కేంద్రంలో కారు గుర్తుకే ఓట్ వేసి గెలిపించాలి అని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డప్పు చప్పులతో, మహిళాలు కోలాటలతో, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



హన్మకొండ, నవంబర్ 24, మనం న్యూస్ : హనుమకొండ 7వ డివిజన్ బ్రాహ్మణవాడ కు చెందిన మాజీ కార్పొరేటర్ కానగంటి శేఖర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## సమాజంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమం నా బాధ్యత

• మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించండి
• సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ
• సీపీఎం పార్టీ ఇంటింటి ప్రచారం



హుజూర్‌నగర్, నవంబర్ 24, మనం న్యూస్: సమాజంలో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని మీ బిడ్డగా ఎమ్మెల్యేగా గెలిపించాలని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని పలు వార్డుల్లో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీపీఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగిస్తుందని హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిస్థితులపై, సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఒక్కసారి అవకాశం ఇస్తే నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటికి వెళ్ళి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రశ్నించే వారిని గెలిపించుకోవాలని కోరారు. పలు వార్డులలో మహిళలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, కొప్పుల రజిత, వెలుగూరు జ్యోతి, మేకనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, తురక వీరయ్య, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, నర్సింగ్ లింగమ్మ, లక్ష్మమ్మ, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, చింతకాయల పర్వతాలు, సాంభయ్య, వీరస్వామి, అక్కమ్మ, నాగమణి, మట్టమ్మ తదితరులు పాల్గొన్నారు. గరిడేపల్లిలో.... మండల పరిధిలోని వెలిదండ, సుబాష్‌నగర్ గ్రామాల్లో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, మండల కార్యదర్శి ఎస్కే. యాకూబ్, చెరుకు ఏకలక్ష్మీ, దానాల సోమయ్య, ములకలపల్లి కాశయ్య, సుశీల, భిక్షం, మాణిక్యం, ప్రమీళ, గోపి, రామారావు, పాల్గొన్నారు.

# మోడీది నేర ఆలోచన

- కేసీఆర్ పాలనలో పెరిగిన నిరుద్యోగం
- టిఆర్ఎస్, బిజేపీ, ఎంఐఎం ఒక్కటే
- పువ్వాడ తోటలో గంజాయి మొక్క అజయ్
- సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ఖమ్మం, నవంబర్ 24 (మనం బ్యూరో): మోడీపాలన నేర ఆలోచనతో సాగుతున్నదని ప్రత్యర్థులను ఇబ్బందులను పెట్టడం, రాజ్యంగా సంస్థలను ద్వంసం చేయడమే లక్ష్యంగా పరిపాలిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. దేశవ్యాపితంగా బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సిపిఐ పని చేస్తుందన్నారు. శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ దేశ వ్యాపితంగాఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్నామని ఆ క్రమంలోనే ఒక్క స్థానానికే పరిమితమై కాంగ్రెస్‌తో ఎన్నికల ఒప్పందం చేసుకున్నామన్నారు. ఒక్క ఓటుతో తెలంగాణా ప్రజలు మూడు పార్టీలకు బుద్ధిచెప్పాలని నారాయణ పిలుపు నిచ్చారు. బి.ఆర్.ఎస్., బీజేపీ, ఎం.ఐ.ఎం. లోపాయకారి ఒప్పందాలతో పనిచేస్తున్నాయని ఆ క్రమంలోనే ఎం.ఐ.ఎం. రాజాసింగుపై పోటీ పెట్టలేదని నారాయణ తెలిపారు. ఒకప్పుడు ముఖ్యమంత్రి బీజేపీకి వ్యతిరేకంగా పనిచేశారని ఆక్రమంలోనే మునుగోడులో మద్దతు ఇచ్చామని,, కూతురు లిక్కర్ కేసులో ఉన్న తరువాత కేసీఆర్ వైఖరి మారిపోయిందన్నారు. కేంద్రం తెలుగు రాష్ట్రాలకు బద్ధ శత్రువని, రాజ్యంగా బద్ధంగా రావలసిన నిధులు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రస్తుతం జరు



గుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నాలుగింటిలో బీజేపీ ఓడిపోతుందన్నారు. అటవీ సంసరక్షణ చట్టాన్ని మార్చి ఆదివాసీలను బయటకు పంపే ప్రయత్నం జరుగుతోందన్నారు. చంద్రబాబు ఆరెస్టు, బైయిల్ వెనుక బీజేపీ ఉందన్నారు. పార్టీ మారిన నాలుగు రోజులకే మాజీ ఎంపి వివేక్ ఆర్థిక నేరస్తుడయ్యాడని, జైల్లో ఉండాల్సిన జగన్ జైల్‌కు పోకుండా బెయిల్‌పై ఉండటం జాతీయ రికార్డు అని నారాయణ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కూలిపోవడం, పేపర్‌లీక్‌లు, 50 శాతం కమీషన్లు, కేసీఆర్ పుట్టిముంచనున్నాయని జోస్యం చెప్పారు. తెలంగాణ ప్రజలు అవినీతినైనా సహిస్తారు కాని అహంకారాన్ని సంహించరన్నారు. ఎం.ఎల్.ఏలకు ప్రవేశం లేని అసెంబ్లీ ఎందుకని ఆయన ప్రశ్నించారు. కేసీర్ కేబినెట్‌లో తెలంగాణా ద్రోహులే ఎక్కువగా ఉన్నారని, ఆత్మహత్యలను సైతం వక్రీకరిస్తున్నారని నీళ్ళు, నిధులు, నియమకాలు ప్రజలకు దక్కలేదన్నారు.

### పువ్వాడ అజయ్ గంజాయి మొక్క

పువ్వాడ పూలతోటలో గంజాయి మొక్క అజయ్ కుమార్ అని నారాయణ విమర్శించారు. పువ్వాడ నాగేశ్వరరావు మామిడి మొక్క అయితే ఆయన తోటలో గంజాయి మొక్క మొలిచిందన్నారు. తండ్రిని మూడు సార్లు మోసం చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఓడిపోయేది పువ్వాడ అజయ్ కుమారేనన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ మద్దతు ఇవ్వడంలేదంటూ ఆపవాదు మోపడం సరికాదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 9 నియోజకవర్గంల్లో కాంగ్రెస్ గెలుపు కోసం సి.పి.ఐ కృషిచేస్తుందన్నారు. సి.పి.ఐ నేత పువ్వాడ నాగేశ్వరరావు కుమారుడైనంత మాత్రాన బి.ఆర్.ఎస్.కు మద్దతు ఇస్తారనుకోవడం అనవసర ప్రచారమన్నారు. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయకార్యదర్శి దండి సురేష్, కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్.కె.జానిమియా పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మాదిగలు అండగా నిలవాలి

- జిల్లాలో 10కి10 కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- మాదిగలను విస్మరించిన బీఆర్ఎస్ బుద్ధి చెప్పండి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి




ఖమ్మం, నవంబర్ 24, (మనం న్యూస్): గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దళిత ముఖ్యమంత్రి హామీ నుండి, దళితుడికి మూడు ఎకరాలు భూమి, డబుల్ బెడ్ రూమ్‌లు, ఎస్సీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించి మాదిగల అభివృద్ధికి అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో మాదిగలను మోసం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పేవిధంగా ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలి చేవిధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి, వక్కల గడ్డ సోమ చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ మంద కృష్ణమాదిగ చేతకాదని, నేనే చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి రాష్ట్రంలో మాదిగలకు తీవ్ర అన్యాయం చేశాడన్నారు. కేవలం మాదిగ కాబట్టే తాటి కొండ రాజయ్యను మంత్రి పదవి నుండి తొలగించారని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను ఓట్ల కోసమే వాడుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశాడన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఒక్క జిల్లా అధ్యక్ష పదవిని కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. అవకాశం ఉన్నప్పటికీ యూనివర్సిటీలలో వైస్ ఛాన్సులర్, జిల్లా పరిషత్ చైర్మన్‌ని మాదిగలకు కేటాయించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఐపిఎస్ అధికారి కృష్ణ ప్రసాద్ డిజిపి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ కేవలం మాదిగ సామాజిక వర్గం కావడం వల్లనే ఇవ్వలేదన్నారు.వర్గీకరణ చేస్తామని ప్రధాని మోడీ చెప్పి మళ్లీ కమిటీ వేయడం కాలయాపన కోసమేనన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే ఈ హామీలు ఇస్తున్నారని విమర్శించారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే డిసెంబర్ 4 నుండి 22 వరకు జరిగే పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. కేవలం 3, 4 చోట్ల గెలిచే అవకాశం ఉన్న బిజెపి పార్టీ బీసీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తుందన్నారు. బిసి ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ పేరుతో అటు బీసీలను ఇటు ఎస్సీలను ఎలక్షన్లకు వాడుకుంటుందని విమర్శించారు.నెలరోజులో ఇళ్ల స్థలాలు ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి జర్నలిస్టులనే మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. అందుకే బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలన్నారు. ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రవీంద్ర బాబు, రాకేష్ చంద్ర, కాంపాటి వెంకన్న పాల్గొన్నారు.

## నేటి ప్రియాంక గాంధీ పర్యటనను జయప్రదం చేయాలి

- ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నవంబర్ 24, (మనం బ్యూరో): ఖమ్మం నగరంలో శనివారం జరిగే ప్రియాంక గాంధీ రోడ్‌షోను జయప్రదం చేయాలని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం పట్టణంలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్, టిడిపి, సిపిఐ నాయకులతో ఏర్పాటుచేసిన ర్యాలీ సన్నాహక సమావేశంలో తుమ్మల మాట్లాడారు. రాష్ట్రం, దేశం మొత్తం గర్వించే విధంగా ప్రియాంక రోడ్‌షోను నిర్వహించేందుకు అందరూ సహకరించాలన్నారు. ప్రతి డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జిలు సిపిఐ, టిడిపి పార్టీల నాయకులు తరలి రావాలన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని సభని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పార్లమెంటరీ ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరావు, సిపిఐ నాయకులు పోటు ప్రసాద్, జమాల్ పాషా, జంగిరాల రాజేష్, చోటే బాబా, జ్యోతిర్మయితో పాటు ఖమ్మం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జులు, టిడిపి సిపిఐ కాంగ్రెస్ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బోడియా తండాలో కారు గుర్తు ప్రచారం



కూసుమంచి, నవంబర్ 24, (మనం న్యూస్): పాలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కూసుమంచి మండలం బోడియా తండా, పురియా తండా, కొత్తూరు, ఎర్రగడ్డ తండా,దుబ్బ తండా గ్రామంలో ఇంటింటి తిరుగుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను, కందాళ వ్యక్తిగత సహాయ సహకారాలను వివరిస్తూ, ప్రచారం నిర్వహించిన కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీపిక, స్థానికంగా ఉన్నటువంటి గ్రామాల్లోని నాయకులు తిరిగి ప్రజలకు బొట్టు పెట్టి, కారు గుర్తు చూపిస్తూ మీ అమూల్యమైన ఓటు కందాలు ఉపేందర్ రెడ్డికి వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ముక్తకంఠంతో ప్రచారం చేస్తున్నారు, ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ, ప్రజలకి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలుపరిచే విధంగా కృషి చేస్తానసామీ ఇచ్చారు.

## ఈవియంల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 24, (మనం ప్రతినిధి): ఈవియంల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం లక్ష్మి దేవిపల్లి మండలం, శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆరట్స్ అండ్ సైన్సు కళాశాలలో కొత్తగూడెం నియోజకవర్గ ఈవియం కమిషనింగ్ ప్రక్రియను ఆమెతనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది కమిషనింగ్ ప్రక్రియలో చేయాల్సిన, చేయకూడని పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈవియంలు కేటాయింపు జరిగిందని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గంలో 253 పోలింగ్ కేంద్రాలున్నాయని, 125 శాతంతో 632 బ్యాలెట్, 316 కంట్రోల్ యూనిట్లు, 140 శాతంలో 354 వివిపాట్లు కేటా యించినట్లు చెప్పారు. ఈవి యంలు కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తదుపరి సీల్స్ వేయు టలో తగు జాగ్రత్తలుపా టించాలనిసూచించారు. ఈ వియంలలో సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు, కేటాయించిన గుర్తులు ఏర్పాటు ప్రక్రియను సిసికెమేరాలలో నిక్షిప్తం చేసినట్లుచెప్పారు. కమిషనింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్లు చెప్పారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తదుపరి మెటీరియల్ తరలింపులో తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న పోలింగ్ మెటీరియల్ రిసెప్షన్ కేంద్రం వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి శిరీష, తహసిల్దార్లు పుల్లయ్య, నాగ రాజు, బిఎస్పి నుండి లింగేష్, బిఆర్ఎస్ నుండి లక్ష్మణ్బు, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నుండి సిహెచ్ వెంకటరావు, గోడ్వానా దండకారణ్య పార్టీ నుండి సనపా కోటేశ్వరావు, స్వ తంత్ర్య అభ్యర్థి అవుటపల్లి భాస్క రావు తరపున ఈ భాస్కర్, ఎన్నికల్లో పోటీ చేయు స్వతంత్ర అభ్యర్థులు ఆజంషేక్, ఇమంది ఉదయ్ కుమార్, కటుకోజ్వుల నాగేశ్వర్రావు, కొయ్యల సరిత, గుమలాపురం సత్యనారాయణ, శ్రావణబోయిన నర్సయ్య, బర్ల వెంకటరావు, కల్తీ లెనిన్, కొమరం బుచ్చయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న పొదెం

- ఏ గ్రామం వెళ్లినా అపూర్వ ఆదరణ
- వీరయ్యకు బ్రహ్మరథం పడుతున్న స్థానికులు
- కాంగ్రెస్ తోనే మేమంతా అంటున్న నియోజకవర్గ ప్రజలు

భద్రాచలం, నవంబర్ 24, (మనం న్యూస్) : భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన పొదెం వీరయ్యకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలో ఎమ్మెల్యే వీరయ్య ఎన్నికల ప్రచారం గావించారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలో ఏ గ్రామం వెళ్లినా వీరయ్యకు అపూర్వ ఆదరణ కనిపిస్తోంది. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు నిర్వహించిన వీరయ్య ఎన్నికల ప్రచార గడువు దగ్గర పడుతుండటంతో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మారుమూల ప్రాంతాల్లో సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎక్కడికక్కడ అన్ని మండలాలు, గ్రామాల్లో విస్తృత పర్యటనలు చేస్తూ ప్రజలను కలుస్తున్నారు. ఎక్కడికి అక్కడ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకత్వం చురుకుగా పని చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో నియోజకవర్గ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంతోంది. నిజాయితీపరుడు, మూడు రంగుల జెండా అనే అంటిపెట్టుకొని చివరి వరకు కొనసాగిన మంచి చరిత్ర వీరయ్యకు ఉండటంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇక్కడ గెలిచేది పొదెం వీరయ్య అనే ధీమాతో స్థానికులు ఉన్నారు.సుందర భద్రాద్రి ప్రగతిని సీఎం కేసీఆర్ చేపట్టకపోవడం, అసలు రామయ్య గుడినే కెసిఆర్,కేటీఆర్ దర్శించకపోవడం భద్రాచల పుణ్యక్షేత్రంలో ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. ఈ అంశంపై పొదెం పలుమార్లు లేవనెత్తటం, భద్రాద్రి రామయ్య పై పొదెం కున్న భక్తిని




కూడా స్థానికులు వీరయ్యను ఎంతగానో విశ్వసిస్తున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే వీరయ్యను టార్గెట్ చేయడం,నిధులు ఇవ్వకపోవడం స్థానికుల్లో మొదటి నుంచి ఈ అంశమే చర్చ జరుగుతుంది. అందుకే ఈసారి దేశంలో కాంగ్రెస్, రాష్ట్రంలో కాంగ్రెస్, భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలవటం ఖాయమని స్థానిక ప్రజలు ఘంటాపదంగా నొక్కి వక్కాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి తప్పకుండా వీరయ్యను గెలిపించుకోవడం ద్వారా భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి వేగిరమవుతుందని స్థానికుల అభిప్రాయపడుతున్నారు.భద్రాచలం నియోజకవర్గంలోని భద్రాచలం పట్టణం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం,వాజేడు మండలాల్లో ప్రతి చోట వీరయ్య గెలిపే సాధ్యమన్న ప్రచారం హోరెత్తుతోంది. ఏ నోట విన్నా ఇదే మాట స్పష్టమవుతోంది. దీంతో ఇక వీరయ్య గెలుపు నల్లేరుపై నడికేనని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. గత ఎన్నికల్లో కేవలం 13 రోజుల్లోనే వీరయ్య గెలుపు సాధ్యమైందని, ఈసారి గతం కంటే డబల్ రెట్ల మెజారిటీ వీరయ్యకు వస్తుందని అందరూ అంచనా వేస్తున్నారు. రోజు,రోజుకు వీరయ్యకు అన్ని వర్గాల నుంచి మద్దతు కూడా పెరుగుతోంది. పెద్ద ఎత్తున ఇతర పార్టీల నుంచి పలువురు నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ తిరుగులేని రాజకీయ పార్టీగా ఆవిర్భవించింది

# అసెంబ్లీకి ప్రజా పోరాటాల సారథులు

- సీపీఎం అభ్యర్థులను పంపించండి
- త్రిపుర మాజి ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్




ఖమ్మం, నవంబర్ 24, (మనం బ్యూరో): వచ్చే తెలంగాణ ఎన్నికలలో ప్రజా పోరాటాల సారథులుగా పోటీలో ఉన్న సీపీఎం అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని త్రిపుర మాజి ముఖ్యమంత్రి, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ ని గెలిపించాలని కోరుతూ ఖమ్మం త్రి టౌన్ లో రోడ్ షో, భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రోడ్ షో గాంధీ చౌక్‌లో ప్రారంభమై గాంధీ నగర్,పంపిగ్ వెల్ రోడ్, సుందరయ్య నగర్, టింబర్ డిపో రోడ్, మార్కెట్ రోడ్ మీదుగా బోస్ బొమ్మ సెంటర్ వరకు జరిగింది. అక్కడ జరిగిన సభలో మాణిక్ సర్కార్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ పాలనలో ప్రజలు విసుగెత్తి పోయారని, నిరుద్యోగ తీవ్రత, ధరల పెరుగుదల ఇంకా అనేక రకాలుగా ప్రజలను పిల్చుకుతిన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఎన్నికలలో ప్రజలు చైతన్యాన్ని ప్రదర్శించాలని, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతున్న సీపీఎం అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నాయని, వారు ఎప్పుడైన కార్మికుల,ప్రజా సమస్యలపై పోరాడారా అని ప్రజలు ఆలోచించారు. నిత్యం ప్రజల కోసం కార్మికుల, ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎంఅభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతూ తాను గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో ఉన్నట్లు తెలిపారు. తనను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల,ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు,సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఎం కార్పొరేటర్లు యర్రా.గోపి, యల్లంపల్లి వెంకట్రావ్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా.శ్రీనివాసరావు, యం.ఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, తుమ్మ విష్ణువర్ధన్,పిన్నింటి రమ్య, బండారు.రమేష్, యకయ్యా, యస్. నవీన్ రెడ్డి, చింతల.రమేష్, తుడుం ప్రవీణ్, వై.శ్రీనివాసరావు,త్రీ టౌన్ నాయకులు వాజినేపల్లి. శ్రీనివాసరావు, యర్రా.రమేష్,పత్తిపాక.నాగసులోచన, యస్.కే సైదులు, ఖాసిం,శీలం.వీరబాబు, ,బి.చౌదరి,పాపారావు, ఎస్ కే బాబు పోతురాజు జార్జి ఎస్.కె కాసిం సిఐటియు నాయకులు ఎర్ర మల్లికార్జున్ పావురాల నాగేశ్వరరావు సారంగి రమణ జంగం నగేష్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు నవంబర్ 30 ఎక్స్‌పైరీ డేట్



- రాహుల్ భారత్ జోడో యాత్రతో పెరిగిన పార్టీ ప్రతిష్ట
- కేసీఆర్ బైబై చెప్పనున్న రాష్ట్ర ప్రజలు
- ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు
- అఖిల భారత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయరాం రమేష్

ఖమ్మం, నవంబర్ 24, (మనం బ్యూరో): నవంబర్ 30వ తేదీ బిఆర్ఎస్ పాలనకు ఎక్స్‌పైరీ తేదీ అని అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయరాం రమేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని సంజీవరెడ్డి భవనంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం తెలంగాణలో రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర వల్ల పార్టీ ప్రతిష్ట పెరిగిందని, తద్వారా రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని అర్థమైందన్నారు. తెలంగాణలో రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడడానికి రెండో కారణం ఉద్యోగాలని, తెలంగాణలో పబ్లిక్ కమిషన్ ద్వారా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. నోటి ఫికేషన్లు పరీక్షలకే పరిమిత మైందన్నారు. తెలంగాణలో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పా ల్పడుతున్నారన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడటానికి మూడో కారణం సామాజిక న్యాయమన్నారు. ముఖ్యమం త్రి, ముఖ్యమంత్రి కొడుకు, కుమారె, మేనల్లుల్లకు పదవులు దక్కాయన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత కెసిఆర్ కుటుం బానికి న్యాయం జరిగిందే తప్ప పేదలకు, దళితులకు ఏం జరగలేదన్నారు. 30 తర్వాత బిఆర్ఎస్‌కి, బిజెపికి, ఎంఐఎంకి బా య్ బాయ్ చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ గుర్తు కారు అంబాసిడర్ కారు అని, అది మ్యూజి యంలో ఉండాల్సిన రోజు వచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగే శ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచించే వ్యక్తి రేగా

- బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి
- ఈవీఎం నమూనాతో ఇంటింటికీ ప్రచారం
- ఎంపీపీ రేగా కాళిక



కరకగూడెం, నవంబర్ 24, (మనం న్యూస్): నిరంతరం పినపాక నియోజకవర్గ ప్రజల భవిష్యత్తు గురించి ప్రతి క్షణం ఆలోచించే రేగా కాంతారావు వ్యక్తిని గెలిపించాలని కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అన్నారు. గొల్లగూడెం గ్రామంలో ఈవీఎం నమూనాతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ నెల 30వ తేదీన జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు కారు గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కారు గుర్తుకు ఓటువేసి అధిక మెజారిటీతో గెలిపించాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ,24 గంటల కరెంటు,గృహలక్ష్మి, షాదిముబారక్, ఆసరా పెన్షన్లు,కుల వృత్తులకు ఆర్థిక సాయం, చేపల పంపిణీ సిసి రోడ్లు,బ్రిడ్జిలు, దళిత బంధు, రూపాయి కిలో బియ్యం,బతుకమ్మ చీరలు, పెన్షన్లు, ఇలాంటి మరెన్నో పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ కొమరం కాంతారావు, స్థానిక సర్పంచు ఇర్ప. విజయ్ కుమార్, బూత్ ఇంచార్జీలు గుడ్ల రంజిత్ కుమార్, మలకం వెంకటేశ్వర్లు, సుతారి నాగేష్, ఇర్ప రామయ్య, కుంజ లక్ష్మయ్య, ఇర్ప. నాగేష్, ఇర్ప కుషేలుడు, ఎండీ ఫారుఖ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తొలి టీ20లో వీళ్లిద్దరూ అట్టర్ ఫ్లాప్..

• అందుకే ఆసీస్ భారీ స్కోరు!



ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టీ20లో భారత జట్టు థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచులో బ్యాటుతో సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, రింకూ సింగ్ చెలరేగారు. దీంతో 208 పరుగుల భారీ లక్ష్యాన్ని కూడా భారత జట్టు ఈజీగా ఛేదించేలా కనిపించింది. అయితే చివరి ఓవర్లో రెండు వరుస రనౌట్లు మ్యాచ్ను థ్రిల్లింగ్గా మార్చేశాయి. ఈ క్రమంలో ఈ మ్యాచులో ఫ్లాప్ అయిన ప్లేయర్లు ఎవరని ఒకసారి పరిశీలిస్తే..

రవి బిష్ణోయి: టీమిండియా యువ స్పిన్నర్ రవి బిష్ణోయి ఈ మ్యాచులో పెద్దగా ఆకట్టుకోలేదు. సెంచరీతో చెలరేగిన ఆసీస్ యువ ప్లేయర్ జోష్ ఇంగ్లిస్ను రెండుసార్లు అవుట్ చేసే అవకాశం బిష్ణోయికి దక్కింది. అయితే ఈ రెండు సార్లూ దాన్ని అతను నేలపాలు చేశాడు. జోష్ ఇంగ్లిస్ తన ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఒక క్యాచ్ ఇచ్చాడు. దాన్ని అందుకోవడంలో బిష్ణోయి విఫలమయ్యాడు. ఆ తర్వాత కాసేపటికే నాన్స్ట్రైకర్ ఎండ్లో ఇంగ్లిస్ను రనౌట్ చేసే అవకాశం దక్కింది. అప్పుడు బౌలింగ్ చేస్తున్న బిష్ణోయి.. ఆ రనౌట్ను కూడా చెడగొట్టేశాడు. ఈ తప్పులకు ఇంగ్లిస్ చేతిలో భారీ మూల్యం చెల్లించుకున్నాడు. బిష్ణోయి బౌలింగ్లో భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. దీంతో ఈ స్పిన్నర్ కేవలం 4 ఓవర్లలోనే 54 పరుగులు సమర్పించుకున్నాడు.

ప్రసిద్ధ్ కృష్ణ: విశాఖపట్టణం పిచ్ నుంచి ప్రసిద్ధ్ కృష్ణకు అంత సహకారం లభించని మాట వాస్త వమే. అలాంటి సమయంలోనే ఆటగాడి తెంపరితనానికి పెద్ద పరీక్ష ఎదురవుతుంది. దీన్ని ఎదుర్కోవడంలోనే అతని నాణ్యత కూడా బయటపడుతుంది. కానీ ఈ విషయంలో కృష్ణ దారుణంగా విఫల మయ్యాడు. నాలుగు ఓవర్లలో ప్రసిద్ధ్ కూడా బిష్ణోయిలాగే 54 పరుగులిచ్చి ఒక్క వికెట్ తీసుకున్నాడు. తను వేసిన తొలి మూడు బంతులను షార్ట్ పిచ్ డెలివరీలు వేశాడు కృష్ణ. వీటికి షార్ట్, స్మిత్ ఇద్దరూ భారీ షాట్లు ఆడారు. ఇక ఆ తర్వాత ఇంగ్లిస్ అయితే ప్రసి ద్ధ్కు చుక్కలు చూపించాడు. రెగ్యులర్ పేసర్ల గైర్హాజరీలో బౌలింగ్ బృందానికి నాయకత్వం వహిస్తాడని అనుకున్న ప్రసిద్ధ్ ఇంత దారుణంగా ఆడటం వల్లనే ఆసీస్ అంత భారీ స్కోరు చేసిందని చెప్పాలి.

# తొలి టీ20లో ఈ ముగ్గురూ సూపర్ హిట్..

• లేదంటే టీమిండియా ఓడిపోయేదే!

ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టీ20లో భారత జట్టు థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచులో బ్యాటుతో సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, రింకూ సింగ్ చెలరేగారు. దీంతో 208 పరుగుల భారీ లక్ష్యాన్ని కూడా భారత జట్టు ఈజీగా ఛేదించేలా కనిపించింది. అయితే చివరి ఓవర్లో రెండు వరుస రనౌట్లు మ్యాచ్ను థ్రిల్లింగ్గా మార్చేశాయి. ఈ క్రమంలో ఈ మ్యాచులో అద్భుతంగా ఆడి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ప్లేయర్లు ఎవరంటే?

## సూర్యకుమార్ యాదవ్

తొలిసారి టీమిండియా కెప్టెన్గా బాధ్యతలు తీసుకున్న సూర్యకుమార్ యాదవ్. ఈ మ్యాచులో బ్యాటుతో చెలరేగాడు. వరల్ కప్లో తేలిపోయింది ఇతనేనా? అనేలా ఆడాడీ టీ20 స్పెషలిస్ట్. మూడు ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును అద్భుతమైన బ్యాటింగ్తో ఆదుకున్నాడు. ఈ మ్యాచులో కేవలం 42 బంతుల్లోనే 80 పరుగులు బాది జట్టును విజయానికి అడుగు దూరంలో నిలిపాడు.

## రింకూ సింగ్



విజయానికి అడుగు దూరంలోకి టీమిండియా వచ్చిన తర్వాత.. ఆ చివరి అడుగు వేయించింది మాత్రం రింకూ సింగే. ఫీల్ సెట్టింగ్ను తనకు అనుకూలంగా వాడుకున్న ఈ కుర్రాడు.. సూర్యకుమార్, అక్షర్ పటేల్ అవుటైనా కూడా ఏమాత్రం టెన్షన్ పడలేదు. తనదైన స్టైల్లో బ్యాటింగ్ చేస్తూ చివరి బంతికి సిక్సర్తో మ్యాచ్ ముగించాడు. అయితే అది నోబాల్ కావడంతో సిక్స్ను అంపైర్లు పరిగణనలోకి తీసుకోలేదు. అంత ఒత్తిడిలో సిక్సర్లు బాదడం తన స్పెషాల్టీ అని నిరూపించుకున్నాడు.

## ముఖేష్ కుమార్

బంతితో భారత బౌలింగ్ విభాగం అంతా ఈ మ్యాచులో తేలిపోయింది. అయినా సరే ముఖేష్ కుమార్ మాత్రం అద్భుతంగా బౌలింగ్ చేశాడు. పిన్ పాయింట్ యార్కర్లతో డెత్ ఓవర్లలో ఆసీస్ దూకుడుకు కళ్లెం వేశాడు. ఆవేష్ ఖాన్ను కాదని తనను జట్టులోకి తీసుకోవడం సరైన నిర్ణయమే అని నిరూపించుకున్నాడు. తోటి పేసర్లు అర్షదీప్, ప్రసిద్ధ్ కృష్ణ భారీగా పరుగులు సమర్పించుకుంటుంటే.. తను మాత్రం కేవలం 7.25 ఎకానమీతోనే బౌలింగ్ చేసి అందర్నీ ఆకట్టుకున్నాడు.

# కోహ్లీ, రోహిత్ టీ20 భవితవ్యంపై మాజీ దిగ్గజం క్లారిటీ!

వచ్చే ఏడాది టీ20 వరల్ కప్ జరగనుంది. ఇలాంటి సమయంలో వెటరన్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారా? అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా వన్డే వరల్ కప్ తర్వాత రోహిత్ శర్మ టీ20లకు దూరమవుతున్నాడని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో వీళ్లిద్దరి టీ20 కెరీర్పై మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా కీలక వ్యాఖ్యలు చేశాడు.

కోహ్లీ, రోహిత్ ఇద్దరూ కూడా టీ20 క్రికెట్ ఆడే సత్తా ఉన్న ప్లేయర్లే అని నెహ్రా అన్నాడు. ఆసీస్తో టీ20 సిరీసులో కూడా వీళ్లిద్దరూ ఆడటం లేదు. దీనిపై నెహ్రా స్పందించాడు. 'విరాట్ కోహ్లీ ఒక సంవత్సరంలో 800 పరుగులు, ఒక సంవత్సరంలో వెయ్యి పరుగులు చేశాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ ఆడుతున్న విధానం చూస్తే.. సెలెక్టర్లు కూడా అతన్ని ఆడించాలని టెంప్ట్ అవుతారు' అని చెప్పాడు. 'అయితే కోహ్లీ, రోహిత్ ఇద్దరితో వారు ఆడతారా? లేదా? అని మాత్రం సెలెక్టర్లు అడిగే అవకాశం ఉంది. ఒకవేళ వాళ్లు విశ్రాంతి తీసుకుంటామని అంటే ఒప్పుకుంటారు' అని నెహ్రా వివరించాడు. కోహ్లీ, రోహిత్ ఇద్దరూ కూడా ఈ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటిస్తే తప్ప వాళ్లు ఏ ఫార్మాట్ అయినా ఆడగల సమర్థులేనని కితాబిచ్చాడు. కోహ్లీ, రోహిత్ ఇద్దరూ అంత త్వరగా రిటైర్మెంట్ ఇవ్వకూడదనే కోరుకుంటున్నానని చెప్పాడు. 'రోహిత్, కోహ్లీ ఇద్దరూ కూడా ఏ ఫార్మాట్ అయినా ఆడగల సత్తా ఉన్న వాళ్లే. పరుగులు



చేస్తూ, సంతోషంగా ఉన్నంత కాలం వాళ్లు ఆడగలరు' అని నెహ్రా వివరించాడు. విరాట్, రోహిత్ ఇద్దరూ కూడా పొట్టి ఫార్మాట్లో చాలా అద్భుతమైన రికార్డు సృష్టించిన వాళ్లే. ఈ ఏడాది ఐపీఎల్లో కోహ్లీ సూపర్గా ఆడాడు. 14 మ్యాచుల్లో రెండు సెంచరీలతో 639 పరుగులు చేశాడు. ఇక వన్డే వరల్ కప్లో రోహిత్ ఆటతీరు చూసిన ఎవరైనా సరే అతన్ని టీ20లో ఆడించాలని కోరుకుంటారు. ఎందుకంటే పవర్ ప్లేలో రోహిత్ ఎంత విధ్వంసం సృష్టించాడో అందరూ చూశారు. అందుకే అతన్ని టీ20 వరల్ కప్ వరకు కొనసాగించాలని ఫ్యాన్స్ కోరుకుంటారు.

# కేకేఆర్ వదిలేస్తే అతని కోసం 9 జట్లు పోటీ పడుతాయి: ఆశిష్ నెహ్రా



టీమిండియా యువ ఫినిషర్ రింకూ సింగ్పై టీమిండియా దిగ్గజ పేసర్, గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా ప్రశంసల జల్లు కురిపించాడు. అసాధారణ బ్యాటింగ్తో ఆటలో అత్యున్నత స్థాయికి చేరాడని కొనియాడాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్లో భాగంగా గురువారం వైజాగ్ వేదికగా ఉత్కంఠగా సాగిన తొలి మ్యాచ్లో రింకూ సింగ్ ఆఖరి బంతికి సిక్స్ బాది సంచలన విజయాన్ని అందించాడు. నోబాల్ కావడంతో ఈ సిక్స్ పరిగణలోకి రాకపోయినా.. అతను మ్యాచ్ ముగించిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ఈ ఇన్నింగ్స్ నేపథ్యంలోనే రింకూ సింగ్ను కేకేఆర్ వదిలేస్తే మిగతా 9 జట్లు తీవ్రంగా పోటీపడుతాయని ఆశిష్ నెహ్రా తెలిపాడు. ఈ మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్కాస్టర్ జియోసినిమాతో మాట్లాడిన రింకూ సింగ్ను కామెంట్రీ ప్యానెల్ తమ జోకులతో ఆటపట్టించింది. జియోసినిమా కామెంట్రీ ప్యానెల్లో ఉన్న కేకేఆర్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్.. టీమిండియా ఫినిషర్గా ఎదిగేందుకు రింకూ సింగ్ పడ్డ కష్టాన్ని వివరించాడు. 'ఇది రింకూ సింగ్ పడ్డ 5-6 ఏళ్ల కష్టానికి ప్రతిఫలం.'అని తెలిపాడు. వెంటనే రింకూ సింగ్ మాట్లాడుతూ..'కేకేఆర్కు ఆడటం మొదలు పెట్టినప్పుడు నేను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాను. 2018లో నాకు తొలి అవకాశం దక్కినా.. నేను ఏంటో నిరూపించుకోలేకపోయాను. కానీ కేకేఆర్ ఫ్రాంచైజీ నాకు అండగా నిలిచింది. నాపై నమ్మకం ఉంచింది. అభిషేక్ నాయర్ సార్తో కలిసి నేను చాలా కష్టపడ్డాను.'అని తెలిపాడు. కామెంట్రీ ప్యానెల్లో ఉన్న అనంత్ త్యాగీ... 'రింకూ సింగ్ జాగ్రత్త.. ఈ ప్యానెల్లో లక్నోసూపర్ జెయింట్స్, గుజరాత్ జెయింట్స్ స్కౌట్స్ కూడా ఉన్నారు.'అని జోక్ చేశాడు. వెంటనే ఆశిష్ నెహ్రా.. అతనికి ఏ స్కౌట్తో పనిలేదని, కేకేఆర్ వదిలేస్తే మిగతా 9 ఫ్రాంచైజీలు మినీ వేలంలో గద్దల్లా కొట్టుకుంటాయని తెలిపాడు. 'ప్రస్తుతం అతనికి స్కౌట్తో పనిలేదు. అతను ఇప్పటికే గొప్ప స్థాయికి చేరుకున్నాడు. కేకేఆర్ ఎట్టి పరిస్థితుల్లో రింకూ సింగ్ను వదులుకోదు. కచ్చితంగా రిటైన్ చేసుకుంటుంది. నేను కూడా అదే కోరుకుంటున్నా. ఒకవేళ అతన్ని వదిలేస్తే మాత్రం ఐపీఎల్ వేలంలో మిగతా 9 జట్లు తీవ్రంగా పోటీపడుతాయి.'అని ఆశిష్ నెహ్రా చెప్పుకొచ్చాడు. ఇక తన ఇన్నింగ్స్పై సంతోషం వ్యక్తం చేసిన రింకూ సింగ్.. మ్యాచ్ ముగిస్తాననే నమ్మకంతోనే బ్యాటింగ్కు వచ్చానని తెలిపాడు. నెంబర్ 6లో తాను తరుచుగా ఆడుతానని చెప్పిన రింకూ సింగ్.. గతేడాది ఐపీఎల్లో కూడా ఇదే స్థానంలో బ్యాటింగ్ చేశానన్నాడు.



మనం సినిమా

## త్రిషకు మన్సూర్ అలీ ఖాన్ క్షమాపణలు



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిషకు తమిళ నటుడు మన్సూర్ ఆలీ ఖాన్ ఎట్టకేలకు క్షమాపణలు చెప్పారు. త్రిషపై ఇటీవలే ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై సినీలోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో తమిళ, టాలీవుడ్ చిత్ర ప్రముఖులు త్రిషకు అండగా నిలిచారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయినప్పటికీ ఆయన మాత్రం క్షమాపణలు చెప్పేదే లేదని తేల్చి చెప్పారు. అయితే, పరిస్థితి తీవ్రత నేపథ్యంలో తాజాగా త్రిషపై చేసిన వ్యాఖ్యల విషయంలో ఆయన వెనక్కి తగ్గారు. ఈ మేరకు త్రిషకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. 'నేను కత్తి లేకుండా ఒక వారం పాటు యుద్ధం చేశాను. ఈ వార్లో రక్తపాతం లేకుండానే నేను గెలిచాను. నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నా వ్యాఖ్యలు త్రిష మనసుకు బాధ కలిగించాయి. అందుకు క్షమాపణలు కోరుతున్నా. ఇంతటితో ఈ కళింగ యుద్ధం ముగిసింది' అంటూ వెల్లడించారు.

# మోడ్రన్ గన్స్తో స్టైలిష్ లుక్లో రవితేజ

• ట్రెండింగ్లో ఈగల్ నయా లుక్




టాలీవుడ్ యాక్టర్ రవితేజ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ఈగల్. సినిమాటోగ్రాఫర్ కమ్ డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్నాడు. అనుపమపరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఇప్పటికే మేకర్స్ ఈగల్ నుంచి బ్యాక్ టు బ్యాక్ పోస్టర్లు విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈగల్ నుంచి మరో స్టైలిష్ లుక్ విడుదల చేశారు. మాస్ మహారాజా లాంగ్ హెయిర్, గడ్డంతో బ్లాక్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని ఉండగా.. ముందున్న టేబుల్పై మోడ్రన్ గన్స్ కనిపిస్తున్నాయి. ఈ సారి రవితేజ విధ్వంసం ఓ రేంజ్లో ఉండబోతుందని తాజా లుక్తో మరోసారి క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఇప్పటికే లాంఛ్ చేసిన ఈగల్ టీజర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మాస్ మహారాజా గన్తో శత్రువులపై దండయాత్ర చేస్తున్నట్టుగా ఉన్న ఈగల్ పోస్టర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈగల్ చిత్రాన్ని 2024 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మంటలు చెలరేగుతున్న ఓ ఇంటి ముందు పిస్తోల్ పట్టుకుని కాన్సెప్ట్ పోస్టర్తో సినిమాలో విధ్వంసం అంటే ఎలా ఉంటుందో తెలిసిపోతుంది. ఈ చిత్రంలో కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దావ్జండ్ మ్యూజిక్, బ్యాక్ గ్రాండ్ స్కోర్ అందిస్తున్నారు. రవితేజ మరోవైపు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఆర్టి4జిఎం(వర్కింగ్ టైటిల్)తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా ఆర్టి4జిఎం మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా మొదలైంది.

# రష్మిక డీప్ఫేక్ వీడియోపై లభించిన కీలక ఆధారాలు

స్టార్ నటి రష్మిక మందన్నాకు సంబంధించిన డీప్ఫేక్ వీడియో ఇటీవలే సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఢిల్లీ పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో డీప్ఫేక్ వీడియోకు సంబంధించిన కేసు దర్యాప్తులో తమకు కీలకమైన ఆధారాలు లభించినట్లు ఢిల్లీ పోలీసులు తాజాగా వెల్లడించారు. సాంకేతిక విశ్లేషణ ద్వారా వాటిని పరిశీలిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హేమంత్ తివారీ తెలిపారు. ఏయే అడ్రెస్ నుంచి వీడియో అప్లోడ్ అయ్యిందో గుర్తించే పనిలో ఉన్నట్లు వెల్లడించారు. నిందితుల్ని త్వరలోనే గుర్తించి అరెస్ట్ చేస్తామని పేర్కొన్నారు. రష్మిక మందన్నా సంబంధించిన ఓ డీప్ఫేక్ వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్గా మారింది. దీనిపై సినీ ప్రముఖులు, నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వీడియోకు సంబంధించి ఢిల్లీ మహిళా కమిషన్ కూడా స్పందించింది. ఈ మేరకు ఢిల్లీ పోలీసులకు నోటీసు పంపింది. ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. దీంతో కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.